


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 151 | శనివారం 7 - 2 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 151 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 7 SATURDAY february 2026 PAGES : 8 Rs :2-00


# భూములపై రైతులకే హక్కులు కల్పించాం



- ట్యాంపరింగ్ చేయకుండా రికార్డులన్నీ భద్రం: క్యూ ఆర్ కోడ్‌తో వివరాలు చూసుకునే వీలు
- లంచాల వ్యవస్థకు చరమగీతం పాడేలా భూ హక్కు పత్రాలు: ఎవరు ట్యాంపర్ చేసినా జైలుకు పంపిస్తాం
- కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు

కర్నూలు: భూమిపై ఇతరులెవరూ కన్నేయకుండా ప్రజలకు సర్వహక్కులు కల్పించామని సీఎం చంద్రబాబు తెలిపారు. గతంలో భూ సమస్యల ఫిర్యాదులు ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. ఇప్పుడు భూమిని ఇతరుల పేరుపైకి మారిస్తే వెంటనే తెలుస్తుంది. క్యూఆర్ కోడ్‌తో మీ ఫోన్‌లోనే మీరు చూసుకోవచ్చు. మీ రికార్డులన్నీ కంప్యూటర్‌లో భద్రంగా ఉంటాయి. భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టాం అని చంద్రబాబు అన్నారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. రాజముద్రతో పట్టాదారు పాస్‌బుక్‌లు ఇస్తున్నాం. వీటిని ఎవరైనా ట్యాంపర్ చేస్తే నేరుగా జైలుకే పంపిస్తాం. అలాంటి వారిని వదిలిపెట్టేది లేదు.జీవితంలో ఎవరూ మీ భూమి మీద కన్ను వేయకుండా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. తాను నాలుగో సారి ముఖ్యమంత్రిని అయ్యానని.. ఇప్పటి వరకు తన జీవితంలో ఇన్ని భూ సమస్యలు గతంలో ఎప్పుడూ చూడలేదని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతు కరోనా సమయంలో సైతం పని చేశారని గుర్తు చేశారు. ఏపీలో ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్నది తన సంకల్పమని స్పష్టం చేశారు. టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకుంటూ వెళ్లాల్సి ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశామన్నారు చంద్రబాబు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్, పరిశ్రమలతో రాష్ట్రాభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు. ఓర్వకల్లును తాను అభివృద్ధి చేస్తే.. వాళ్లు సర్వనాశనం చేశారన్నారు. అయినా.. మీ వారసత్వ భూమిపై వైఎస్ జగన్ ఫొటో ఏమిటని రైతులను ఆయన సూటిగా ప్రశ్నించారు. అందుకే రాజముద్రతో కొత్త పుస్తకాలు ఇచ్చి.. మీకు మళ్లీ హక్కు కల్పించానని వివరించారు.మీ జుట్టు జగన్ తన చేతుల్లో పెట్టుకుని పాలించాడని విమర్శించారు. పిల్లలు స్కూల్‌కి వెళ్లితే.. ఆయన ఫొటో చూడాలి.. పొలానికి వెళ్లితే ఆయన ఫొటో చూడాలనే విధంగా వైఎస్ జగన్ ఏర్పాటు చేశారన్నారు. ఈ దుర్మార్గుడి ఫొటో చూడాల్సిన పని ప్రజలకు ఏముందని ఆయన ప్రశ్నించారు. నూటికి 80 శాతం భూ సమస్యలు వస్తున్నాయని విమర్శించారు. లక్ష ఎకరాల ప్రైవేట్ భూములను ప్రభుత్వ భూముల రికార్డుల్లో పెట్టారని మండిపడ్డారు. తాడేపల్లె సమీపంలో 10 ఎకరాల ప్రైవేట్ భూమిని హెలిప్యాడ్‌గా మార్చుకున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆగడాలను ఈ సందర్భంగా ఎండగట్టారు. 70 ఏళ్ల రికార్డున్న ఆ భూమిని ప్రభుత్వ భూమిగా రికార్డులు మార్చారని తెలిపారు. రాజకీయ లబ్ది, వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమాలు, దుర్మార్గాలు చేశారని వైసీపీ అగ్రనేతల ఆగడాలను సీఎం చంద్రబాబు బహిర్గతం చేశారు.ప్రజల ఆస్తులకు భద్రత కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఎవరైనా మీ భూమిపై కన్నేస్తే జైలుకి వెళ్తారని స్పష్టం చేశారు. ఏ ఒక్క తప్పు ఉన్నా ఆ పట్టాదారు పుస్తకం చించేసి.. సరి చేసి ఇంకో పుస్తకం ఇస్తామని వివరించారు. లంచాల వ్యవస్థకు స్వస్తి చెప్పాలని ఉద్దేశ్యంతో ఈ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. మీకు కాల్ చేసి.. వివరాలు తీసుకుని మార్పులు చేస్తున్నామని తెలిపారు. 91 వేల మంది రైతులకు పుస్తకాలు ఇస్తున్నామన్నారు. ఏపీని భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర సెంట్ స్థలం కోసం కుటుంబంలో తగాదాలు వస్తున్నా యని చెప్పారు. రతనాల సీమ అయిన రాయలసీమ రాళ్ళ సీమగా మారిందని.. అందుకే అన్న ఎన్టీఆర్ ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని సంకల్పించారని వివరించారు. రాయలసీ మకు నీరు ఇచ్చిన తర్వాతే.. చెన్నైకి ఎన్టీఆర్ నీరు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు – నగరి ప్రాజెక్ట్‌లు అన్న ఎన్టీఆర్ ఇచ్చారన్నారు. అనంతపురంను ఉద్యానవనంగా మారుస్తున్నామని చెప్పారు. రాయలసీమలో ప్రస్తుతం అత్యధికంగా పంటలు పండించేలా నీరు ఇచ్చామన్నారు. భవిష్యత్‌లో సైతం కరెంట్ ఛార్జీలు పెంచమని చెప్పారు. తాను సీమ బిడ్డనేనని.. అన్న ఎన్టీఆర్ సైతం సీమ బిడ్డేనన్నారు. వైఎస్ జగన్ ఇప్పుడు వచ్చి రాయలసీమ అంటున్నారని పేర్కొన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది తెలుగుదేశం పార్టీ అని గుర్తు చేశారు. పోలవరానికి శనీశ్వరుడిలా అడ్డు తగిలారంటూ జగన్‌పై నిప్పులు చెరిగారు. గోదావరి పట్టిసీమ పెట్టి.. కృష్ణా డెల్టాకు ఇచ్చే100 టీఎంసీల నీరు రాయలసీమకు మళ్లించి ఆ ప్రాంతంలో కరువును తొలగించా మన్నారు.కరువు జిల్లాల్లో కియా కార్లు పరుగెత్తాయని సీఎం చంద్రబాబు తెలిపారు. అలా సీమను అభివృద్ధి చేస్తున్నామని వివరిం చారు. ప్రపంచానికి రాయలసీమ హార్టికల్చర్ అవుతుందని . నగదు కోసం.. కమిషన్‌లకు కక్కుర్తి పడి ఎన్‌జీటీ అనుమతి లేని ప్రాజెక్ట్ తెచ్చి.. తనపై బురద జల్లాలని చూశారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యతదితరులు పాల్గొన్నారు. క్తం చేశారు. తుంగభద్ర (టీబీ) డ్యాం నీళ్లు కర్నూలు జిల్లా ప్రజలు ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్డీఎస్ పూర్తి చేసి.. గుండ్రేవుల కోసం పక్క రాష్ట్రాలతో మాట్లాడి ఒప్పించి నిర్మిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. వేదవతి ప్రాజెక్ట్ తానే ప్రారంభించి.. పూర్తి చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ చుట్టూ తీవ్రవాదులు ఉండే సమయంలో.. ఆ నగరాన్ని తాను అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. వారికి తాను అడ్డు తగులుతున్నానని తిరుపతిలో తనపై దాడికి దిగారని.. కానీ ఆ వెంకటేశ్వర స్వామి తనను కాపాడారన్నారు. బల ప్రదర్శన అనేది ఎన్నికలలో చూపిం చుకోవాలని.. మిగతా సమయంలో ప్రజా సేవ చేయాలన్నారు. రాజకీ యాల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తే తాట తీస్తానని వైసీపీ నేతలను సీఎం చంద్రబాబు హెచ్చరించారు. 1995లో ఉమ్మడి ఏపీ సీఎంగా తాను ఉన్నానని.. కాబట్టే ఇప్పుడు హైదరాబాద్ ,సైబరాబాద్ నగరాలు ఉన్నాయని తెలిపారు. తాను చిత్రగుప్తుడిలా అన్ని రాసుకుంటూ ఉంటానని సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు. సీబీఐ, సిట్ ఏమీ లేదని చెప్పారని అంటున్నారు. అందులో జంతువుల కొవ్వు కలిసిందని ఎన్‌డీడీబీ నివేదిక వెల్లడించింది. బాత్‌రూమ్ క్లీన్ చేసే రసాయనాలతో కల్తీ నెయ్యి సరఫరా చేశారు. శ్రీశైలంలో కూడా రసాయనాలతో ప్రసాదం కల్తీ చేశారు. నేను సీఎం అయ్యాక ప్రిన్సిపల్ సెక్రటరీని నియమించాం. తితిదే ఈవోను మార్చి మంచి ఆఫీసర్‌ను తీసుకొచ్చాం. గతంతో పోలిస్తే లడ్డూలో చాలా వ్యత్యాసం ఉందని చంద్రబాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఫరూక్, టిజి భరత్ పాల్గొన్నారు.

# కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నది ఆయనే: రేవంత్ రెడ్డి

**వారిద్దరినీ కిషన్ రెడ్డి కాపాడుతున్నారని విమర్శలు: కిషన్ రెడ్డి కల్వకుంట్ల కిషన్ రావుగా మారిపోయారని ఎద్దేవా: అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్ స్మార్ట్ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్న**

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో, ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో కేసీఆర్, కేటీఆర్‌లను ఎప్పుడు అరెస్టు చేస్తారని తాను బీజేపీని ప్రశ్నిస్తున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వారిద్దరినీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాపాడుతున్నారని ఆరోపించారు. కిషన్ రెడ్డి ఇక్కడ కల్వకుంట్ల కిషన్ రావుగా మారారని ఎద్దేవా చేశారు.నిజామాబాద్ జిల్లా బర్దీపూర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఎంపీగా ధర్మపురి అరవింద్‌ను రెండుసార్లు గెలిపించినా నిజామాబాద్ ప్రాంతానికి బీజేపీ చేసిందేమీ లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నరేంద్ర మోదీ మూడుసార్లు ప్రధాని అయ్యారని కానీ నిజామాబాద్ స్మార్ట్ సిటీ కాలేదని విమర్శించారు. ఇక్కడి వ్యవసాయం తెలంగాణకే కాదు దేశానికే ఆదర్శమని అన్నారు.నిజామాబాద్‌లో ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు అదనపు నిధులు ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనలతో ఈ జిల్లాలో అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వాళ్లు కార్పొరేటర్లుగా ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందని అన్నారు.తనకు కులం, మతం లేదని, అందరివాడినని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లా గొప్ప నాయకులను అందించిందని, మున్సిపల్ ఎన్నికల్లో విలక్షణమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో నిజామాబాద్ మురికికూపంగా మారిందని విమర్శించారు. మోదీ దగ్గర ధర్మపురి అరవింద్‌కు పరపతి ఉంటే నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు.



# రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

## కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద




దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపుని చ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

# జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి: మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు

సంగారెడ్డి,:కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గం లోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటిం చారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామప ంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపా లిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నిం చారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని



హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమ ర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు. రెండేళ్లు ఓపిక పట్టాలని, వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. జిన్నారం సమస్యలు పరిష్కరించుకుందామని చెప్పారు. రేవంత్ రెడ్డి ముస్లింలకు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, కాబట్టి అందరూ ఏకమై కారు గుర్తు అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# పోలీస్ వ్యవస్థకు ప్రజల విశ్వాసమే అసలైన పునాది

## మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి: జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 06:పోలీస్ వ్యవస్థకు ప్రజల విశ్వాసమే అసలైన పునాదని, నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటు వృత్తిపరమైన అంకితభావంతో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. వార్షిక మొబలైజేషన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా బాపట్ల జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం రాత్రి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బడాఖానా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు, పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించిన ఆటల పోటీలు, వివిధ రకాల కళా ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ విధులు నిరంతరం ఒత్తిడితో కూడుకుని ఉంటాయని, సిబ్బంది 24 గంటల పాటు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. నిత్యం ఉండే పని ఒత్తిడిని పక్కన పెట్టి, సిబ్బంది కొద్దిసేపు ఆహ్లాదకరంగా గడిపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. పోలీస్ శాఖలోని వారందరూ ఒకే కుటుంబంలా కలిసి ఇటువంటి వేడుకలు జరుపుకోవడం వల్ల ఒత్తిడిని జయించి, ఉత్సాహాన్ని పొందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. వార్షిక మొబలైజే షన్ అనేది కేవలం ఒక సాధారణ కార్యక్రమం కాదని, అధికారులు, సిబ్బంది తమ అనుభవాలను పంచుకుంటూ భవిష్యత్తు బాధ్యతలకు సిద్ధమయ్యే ప్రక్రియని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను పునశ్చరణ చేసుకోవడానికి, వృత్తిపరమైన నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఇది ఒక మంచి వేదికన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతర ప్రక్రియని, ప్రజల విశ్వాసాన్ని పొందడమే పోలీస్ వ్యవస్థకు అసలైన పునాదని స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా భౌగోళికంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, ఇక్కడ గ్రామీణ ప్రజలతో పాటు విద్యా సంస్థల కారణంగా యువత ఎక్కువగా ఉంటారని గుర్తు చేశారు. జిల్లాలోని పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి పోలీస్ సిబ్బంది ప్రజా సేవకుడిగా పనిచేస్తూ వారి మన్ననలు పొందాలని తెలిపారు. ముఖ్యంగా క్రమశిక్షణ, వృత్తిపరమైన అంకితభావం, చట్టాల పట్ల అవగాహన, ప్రజల పట్ల సానుభూతి కలిగి ఉండాలని తెలిపారు. మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సాయుధ బలగాలు ప్రజలతో మమేకమై పనిచేస్తూ బాపట్ల జిల్లా పోలీస్ వ్యవస్థకు రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపులో భాగంగా ఎస్పీ క్యాంప్ ఫైర్‌ను వెలిగించి వేడుకలను విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో ఎస్పీ స్వయంగా సిబ్బందికి భోజనాలు వడ్డించి, వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో చీరాల డిఎస్పీ ఎం.డి.మోయిన్, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, జిలాలోని సిఐలు, ఆర్ఐ లు ఇతర పోలీస్ అధికారులు, ఏ.ఆర్ సిబ్బంది పాల్గొన్నారు.



# కర్లపాలెం-పెద్దపులుగువారిపాలెం రహదారి పనుల నాణ్యతలో రాజీ లేదు ... ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ



రాయల్ జర్నలిజం (కర్లపాలెం) ఫిబ్రవరి 6 : ప్రజల సౌకర్యార్థం నాణ్యమైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అభివృద్ధి పనులకు వేగం పెంచుతున్నారు. ఇందులో భాగంగా కర్లపాలెం నుంచి పెద్దపులుగువారిపాలెం వరకు కొనసాగుతున్న రహదారి అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణంలో వినియోగిస్తున్న మెటీరియల్ నాణ్యతను, పనుల పురోగతిని ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే పనులు నిర్వహించాలని సంబంధిత కాంట్రాక్టర్లు, ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే నిర్ణీత గడువులోగా రహదారి అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం, ఆలస్యం జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మరింత మెరుగుపడటంతో పాటు, స్థానిక ప్రజలు, రైతులకు గణనీయమైన మేలు చేకూరుతుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు సులభతరం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొని అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు.

# 22న మంగళగిరిలో జరిగే చేనేత గర్జనను జయప్రదం చేయండి : పిలునిచ్చిన రాష్ట్ర చేనేత జన సమాఖ్య

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 06:
చేనేత వృత్తి పరిరక్షణకు, చేనేత కార్మికుల జీవించే హక్కుకై ఈనెల 22న మంగళగిరిలో జరిగే చేనేత గర్జనకు చేనేత కార్మికులు అధికంగా పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర చేనేత జన సమాఖ్య పిలుపునిచ్చింది. మండలంలోని పలు మగ్గాలను, చేనేత కార్మికులకు సమాఖ్య ప్రతినిధులు శుక్రవారం కలిసి చేనేత రంగం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని చేనేత గర్జనను తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేనేత వ్యతిరేక, విధానపరమైన నిర్ణయాల కారణంగా, చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవనోపాధి పొందుతున్న చేనేత కార్మికులు వృత్తి భరోసా, జీవించే హక్కును కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. రోజువారీ పని, పనికి తగిన వేతనాలు లేకుండా, పని చేస్తేనే తినగలిగే చేనేత కార్మికులు ఆర్థిక సమస్యలు, అనారోగ్యాలతో సతమతమవుతున్నారు, అధిక వడ్డీ రుణాలపై ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నారని, అప్పులు తీర్చడానికి వృత్తిపరమైన భద్రత కల్పించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యల కారణంగా, చేనేత కార్మికులకు ఆత్మహత్య ఒక్కటే మిగిలి ఉన్న ఏకైక మార్గంగా మారిందన్నారు."తన ఆత్మకు, హృదయానికి దగ్గరగా ఉన్నవారు" అని పిలుచుకునే



చేనేత కార్మికుల ఆత్మహత్యలను నివారించే విధంగా పరిపాలన కొనసాగుతుందని హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత వృత్తిని, కార్మికుల సంక్షేమాన్ని ఆదరించి, చేనేత అధికంగా ఉన్న మంగళగిరి నియోజకవర్గంలో ఎన్నికల్లో గెలిచిన మంత్రి నారా లోకేష్, ఎన్నికలకు ముందు చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా తనను తాను చెప్పుకుని గెలిచిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, గత సంకీర్ణ ప్రభుత్వంలో చేనేత రంగానికి తోడ్పడటం ద్వారా ఉపాధిని కాపాడుకునే స్థితిలో ఉన్నప్పటికీ, తదుపరి ఎన్నికల్లో గెలవాలనే ఉద్దేశ్యంతో మాత్రమే తమ వాగ్దానాలను మరచిపోయి చేనేత కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సంకీర్ణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో నూలు సబ్సిడీ, స్థానిక మార్కెట్ అవకాశాలను పెంపొందించడానికి వినియోగదారులకు బట్టల కొనుగోలుపై 20 శాతం రాయితీ, బీమా పథకం గురించి ప్రస్తావించలేదని, చేనేత కార్మికులకు పెను భారంగా ఉన్న జీఎస్టీని రద్దు చేస్తామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని, కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కార్మికులు చెల్లించిన జీఎస్టీ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తామని ఇచ్చిన హామీని సంకీర్ణ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని అన్నారు. 2018 నుండి ఇప్పటివరకు చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా ఇంచార్జిలను కొనసాగించడం ద్వారా ప్రబుత్వమే చేనేత సహకార సంఘాలను నిర్వీర్యం చేసి చేనేత కార్మికులను వృత్తికి దూరం చేస్తున్నాయన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత జన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు దేవన వీరనాగేశ్వరావు, దేవన హేమసుందరరావు, సజ్జా శ్రీనివాసరావు, కుమార్, చింతం గంగాధర్, గుంటూరు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

# టీబీ బాధితులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 06:
మండలంలోని వాడరేవుకు చెందిన రామానంద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరాల గవర్నమెంట్ హాస్పిటల్ నందు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభయాన్ పౌష్టిక పోషకాహార కిట్లను చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, అరుణానంద స్వామీజీ శుక్రవారం పంపిణీ చేశారు. అనంతరం ట్రస్ట్ ద్వారా విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్స్ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం చీరాల నందు నూతనంగా నిర్మించబోతున్న 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ హాస్పిటల్ పనులను ఎమ్మెల్యే కొండయ్య పరిశీలించారు. తదుపరి చీరాల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండయ్య హాజరై ప్రజల వద్ద నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. మొత్తం 45అర్జీలు రాగా వీటిలో ఇంటి నిర్మాణం, ఇంటి స్థలాల కోసం 27, పింఛన్లు 15, పలు సమస్యలపై 3 అర్జీలు వచ్చాయని తెలిపారు. తదనంతరం స్వర్ణ ఆంధ్ర -- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు ట్రై రిక్షాబండ్లను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, ఎంపీడీవో విజయ, తహసీల్దార్ గోపీకృష్ణ, హౌసింగ్ ఏఈ, డిఎల్డిఓ, మున్సిపల్



వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, కౌన్సిలర్ జగదీష్, తేలప్రోలు నాగేశ్వరరావు, గుమ్మ వెంకటేష్, పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జనసేన అంతర్గత అంశాలపై కీలక చర్చ



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 06: జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ చీరాల పర్యటన సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ చీరాల నియోజకవర్గంలో జనసేన పార్టీ అంతర్గత వ్యవహారాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై గురువారం విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బలం కార్యకర్తలేనని, గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత క్రమబద్ధంగా నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటమే పార్టీకి బలమని, ప్రజల మధ్య ఉండే నాయకత్వాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్ మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో జనసేన పార్టీకి మంచి ఆదరణ ఉందని, కార్యకర్తల మధ్య సమన్వయం పెంచి పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. స్థానిక రాజకీయ పరిస్థితులు, కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావలసిన బకాయిలపై ఎమ్మెల్యేకి వినతి



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 06:
ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్. సూర్యనారాయణ ఆదేశాల మేరకు చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యని అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం చీరాలో కలిసి ద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావలసిన బకాయిలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా త్వరలో జరగబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లకు రావలసిన బకాయిలను గురించి అసెంబ్లీలో మాట్లాడవలసినదిగా ఎమ్మెల్యేను వారు కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి న్యాయం జరిగేటట్లు చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బాపట్ల జిల్లా అధ్యక్షులు కె. రోశయ్య, ప్రధాన కార్యదర్శి పసుమర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా విభాగము సహాయ అధ్యక్షురాలు పద్మావతి, కార్యదర్శి జె. మార్తా, బాపట్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారుతి ప్రసాద్, సుబ్బారావు, ప్రభావతి, వసంత వల్లి, రవిబాబు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఘంటసాల 52వ వర్ధంతి వారోత్సవాలు



రాయల్ జర్నలిజం (చీరాల), ఫిబ్రవరి 06:
ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక చీరాల ప్రాంతీయ కమిటీ, చీరాల ఘంటసాల విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో వాకర్స్ అసోసియేషన్ సహకారంతో పద్మశ్రీ ఘంటసాల 52వ వర్ధంతి వారోత్సవాల కార్యక్రమాలు చీరాలలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ ఆవరణలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. చీరాల ఎన్ఆర్ అండ్ పి ఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పోలుదాసు రామకృష్ణ కార్యక్రమానికి అధ్యక్షత వహించి వహించి మాట్లాడుతూ ఘంటసాల ఆలపించిన పాటలు ఆణిముత్యాలు అని, ఆనందాన్ని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయన్నారు. ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు కోట వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఘంటసాల సాంస్కృతిక చైతన్య ఉద్యమం నేటి సామాజిక అవసరమని అన్నారు. చీరాలలో ఘంటసాల విగ్రహం సెంటర్ కేంద్రంగా రాష్ట్రస్థాయిలో సాంస్కృతి చైతన్య కార్యక్రమాలు చీరాల వాకర్స్ అసోసియేషన్, మిత్ర సంఘాల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు కోట వెంకటేశ్వరరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల ఘంటసాల విగ్రహ అభివృద్ధి అభివృద్ధి కమిటీ కోశాధికారి పాలెపు కనకమోహనరావు, పోలుదాసు రామకృష్ణ, చారుగుళ్ళ గురుప్రసాద్, గ్రంధి నారాయణమూర్తి, మద్దు బదిరి నారాయణ, షేక్ దరియా సాహెబ్, కొమ్మూరు వీరాంజనేయులు, తన్నీరు అంకయ్య, చింతా రమేష్, నాగేశ్వరావు, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# పాకాల బీచ్ ఫెస్టివల్ పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి

రాయల్ జర్నలిజం (మార్కాపురం) ఫిబ్రవరి 6 :
మార్కాపురం: పర్యాటకం అభివృద్ధి చెందితే స్థానిక యువతకు విస్తృత స్థాయిలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఏపీ టూరిజం, మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పాకాలలో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించనున్న బీచ్ ఫెస్టివల్ పోస్టర్‌ను శుక్రవారం నాడు గిద్దలూరులో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రకాశం జిల్లాలో ఇప్పటికే చీరాల, సూర్యలంక బీచ్‌ల తరహాలో పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేస్తే వెనుకబడిన ప్రకాశం జిల్లా మరింత ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో టూరిజం రంగం అతిపెద్ద ఉపాధి కల్పించే రంగంగా మారుతుందని ఆయన




పేర్కొన్నారు. టూరిజం ద్వారా లభించే ఉద్యోగ, ఉపాధి అవకాశాలను స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాకాల బీచ్‌ను ముందుగా స్థానికులే ప్రోత్సహించాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని ప్రజలు పాకాల బీచ్ ఫెస్టివల్ జరిగే రెండు రోజులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఆహ్లాదకర వాతావరణంలో ఎంజాయ్ చేయాలని కోరారు. చీరాల, సూర్యలంక బీచ్‌ల పరిసర ప్రాంతాల్లో ప్రస్తుతం సుమారు 1100 రూములు పర్యాటకులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదే విధంగా పాకాల బీచ్‌ను కూడా అభివృద్ధి చేసి పర్యాటకులకు అనుకూలంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందుకు స్థానికుల సహకారం ఎంతో అవసరమని స్పష్టం చేశారు. పాకాల బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, టూరిజం శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాసినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్



రాయల్ జర్నలిజం ( గిద్దలూరు ) ఫిబ్రవరి 6 గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రిగిద్దలూరులో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటన కసినపల్లిలో రూ. 3.60 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, కలెక్టర్ రాజాబాబు లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా, నాణ్యమైన విద్యుత్ కోసం సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టాం రూ. 650 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనుల ద్వారా ఫీడర్ లెవల్ బైఫరకేషన్ ను చేపట్టాము జిల్లాలో ఇప్పటికే 65 శాతం ఆర్టీఎస్ఎస్ పనులు పూర్తి చేశాం ఆగస్టు నాటికి జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పనులు పూర్తి చేస్తాం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ట్రూ డౌన్ అమలు చేస్తున్నాం ఒక్క రూపాయి విద్యుత్ చార్జీ పెంచకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తాం బయో గ్యాస్, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి పారిశ్రామికంగా ప్రకాశం జిల్లాను అభివృద్ధి చేస్తాం

# భావపురి ప్రజల సహకారంతో భావదేవుని ఆలయ పునర్నిర్మాణం చారిత్రక ఘట్టం: కోన రఘుపతి



బాపట్ల, ఫిబ్రవరి 6 (రాయల్ జర్నలిజం):
చోళ రాజుల కాలానికి చెందిన చారిత్రక ప్రాముఖ్యత గల భావదేవుని ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం భావపురి ప్రజల సహకారంతో సాధ్యమైందని, ఈ అవకాశం కల్పించిన ప్రజలకు తాను జీవితాంతం రుణపడి ఉంటానని మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ శాసనసభ్యులు కోన రఘుపతి స్పష్టం చేశారు. బాపట్ల పట్టణంలోని వైయస్సార్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన విస్తృతంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆలయ పునరుద్ధరణ అనేది కేవలం భవన నిర్మాణమే కాకుండా, ఒక చారిత్రక వారసత్వాన్ని కాపాడుకునే బాధ్యత అని అన్నారు. అటువంటి బాధ్యతను ప్రజలందరి సహకారంతో నిర్వర్తించగలిగినం దుకు గర్వంగా ఉందని తెలిపారు. ఆలయ పునరుద్ధరణ ప్రక్రియ అనేక అవరోధాలతో కూడుకున్నదని, నిధుల సమీకరణ నుంచి నిర్మాణ పనుల వరకు ప్రతి దశలో అనేక సవాళ్లు ఎదురయ్యాయని అన్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజల సమిష్టి కృషితోనే ఈ మహత్తర కార్యం పూర్తయ్యిందని వివరించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కాలం చెల్లించడంతో, కమిటీకి సంబంధించిన లెక్కలు పరిశీలించడం, ఆడిటింగ్ పూర్తి చేయడంలో కొంత ఆలస్యం జరిగిందని తెలిపారు. అయితే ఎలాంటి లోపాలకు తావు లేకుండా పారదర్శకంగా లెక్కలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. కమిటీకి వచ్చిన విరాళాలు, ఆలయ అభివృద్ధికి చేసిన ఖర్చుల పూర్తి వివరాలను ఈ సందర్భంగా ఆయన మీడియాకు వెల్లడించారు. ఒకప్పుడు ఆలయంలో నిత్య దీపారాధనకు కూడా నూనె లేని పరిస్థితి ఉండేదని, దీక్షితులు రచించిన కోన ప్రభాకరరావు పుస్తకంలో ఈ విషయం ప్రస్తావించబడిందని గుర్తు చేశారు. అలాంటి స్థితి నుంచి నేడు వైభవోపేతమైన ఆలయ పునర్నిర్మాణానికి చేరుకోవడం భావపురి ప్రజల భక్తి, త్యాగానికి నిదర్శనమని కొనియాడారు. ఆలయ అభివృద్ధి కమిటీతో కలిసి పనిచేసిన అనుభవం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందని, భవిష్యత్తులో కూడా ఆలయ పరిరక్షణకు తన వంతు సహకారం కొనసాగుతుందని కోన రఘుపతి తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, భరద్వాజ్, శ్రీనివాసరావు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

రాయల్ జర్నలిజం (వేటపాలెం), ఫిబ్రవరి 06:
2026-27 విద్యాసంవత్సరంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన గురుకుల పాఠశాలల్లో 5, 6, 7, 8 తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు అర్హులైన విద్యార్థుల నుంచి ఆహ్వానిస్తున్నట్లు, దరఖాస్తు చేసుకునేందుకు మార్చి 4వ తేది తుది గడువని వేటపాలెం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మహ్మద్ నహీదా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేటపాలెం కేంద్రంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నిర్వహిస్తున్న జ్యోతిబాపూలే బిసి గురుకుల బాలుర పాఠశాలలు వేటపాలెం, యర్రగొండపాలెం, కొండేపి, బాలికల పాఠశాలలు టంగుటూరు, మార్కాపురం, కనిగిరి నందు విద్యార్థులు ప్రవేశానికి దరఖాస్తులను మార్చి 4లోపు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని, పరీక్షకు హాజరు కాని విద్యార్థులకు ప్రవేశం ఉండదని తెలిపారు. 6 గురుకుల పాఠశాలల్లో 5వ తరగతికి మొత్తం 380 ఖాళీలు, 6,7,8 తరగతులలో ప్రవేశానికి బ్యాక్‌లాగ్ ఖాళీలు మొత్తం 260 కలవని, ఏప్రియల్‌లో వేటపాలెంలోని మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ బాలుర పాఠశాలలో పోటీ పరీక్ష జరుగుతుందని, మరిన్ని వివరాలకు 9618880036 నెంబరును సంప్రదించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# పేదవారికి సేవలందించడం శుభపరిణామం

**రాయల్ జర్నలిజం (పిట్టలవానిపాలెం), ఫిబ్రవరి 06:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ముందుకు రావడం శుభ పరిణామం అని చందోలు ఎస్సై మర్రి శివ కుమార్ అన్నారు. చందోలు గ్రామానికి చెందిన మల్లెల ఏసోబు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ కుటుంబ పోషణకు కష్టంగా మారడంతో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఎస్సై శివ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా చందోలు ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు కలిసికట్టుగా పేదవారికి సేవలందిస్తూ అండగా నిలుస్తున్నారన్నారు. చందోలు గ్రామానికి చెందిన



మల్లెల ఏసోబు రోడ్డు ప్రమాదానికి గురై వైద్యశాలలో చికిత్స పొంది కుటుంబ పోషణ గడవక ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదవారికి సేవలు అందించడానికి మేమున్నామంటూ ముందుకు వచ్చి తన చేతుల మీదుగా బాధితుడికి ఆర్థిక సహాయం అందించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడానికి యువత మరింత ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి, కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, నందిపాటి శ్రీరామ్ సునీల్,నరాల శెట్టి నాగరాజు,పెద్దమల్లు శ్రీకాంత్, అక్కి శ్రీను, నరాలశెట్టి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సమాజసేవే ప్రధాన లక్ష్యం

## రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు




రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 06: సమాజానికి సేవ చేయడమే ప్రధాన లక్ష్యంగా రోటరీ క్లబ్ పని చేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్యాడిసన్ పేట ఎన్టీఆర్ కాలనీ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద భక్తులు, వృద్ధులు సాయం కాల సమయంలో కూర్చోవడానికి వీలుగా వేజండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో ఏర్పాటు చేసినటువంటి సిమెంటు బల్లలను రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా కుటుంబమే కాదు, నా చుట్టూ ఉన్నవాళ్లు, సమాజం, దేశం కూడా బాగుండాలి. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలి. వాళ్ల భవిష్యత్తు, వాళ్ల పిల్లల భవిష్యత్తు బాగుండాలి అని ఆలోచిస్తూ సమాజం కోసం పాటుపడేది ఒక్క రోటరీ క్లబ్ మాత్రమే అన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు తెచ్చేందుకు, వారి జీవన ప్రమాణాలు పెంచేందుకు రోటరీ క్లబ్ చేసిన, చేస్తున్న సేవలు ఎంతో గొప్పవి. విద్య, వైద్యం, నైపుణ్య శిక్షణ, విలువల పెంపు, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణ ఇలా ఎన్నో రకాల సేవలు రోటరీ క్లబ్ ద్వారా చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, సీనియర్ నోటరీ సభ్యులు సుధీర్ కుమార్, బాపట్ల మాజీ అధ్యక్షులు ఉపేంద్ర గుప్తా, జిట్టా శ్రీనివాసరావు, ఎస్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడమే తన ధ్యేయం: బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 06:**నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ( పి4) కార్యాలయంలో ప్రజా దర్బార్(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన ప్రజల వద్ద నుండి ఆయన స్వయంగా వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ప్రధానంగా పెన్షన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ



సమస్యలు, రోడ్ల మరమ్మతులు, భూ సంబంధిత సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు. అర్జీలు స్వీకరించిన వెంటనే ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడారు. ప్రజలు సమర్పించిన వినతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఎటువంటి జాప్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, ప్రతి అర్జీదారునికి న్యాయం జరిగేలా చూడాలని ఆయన సూచించారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా సమస్యల పరిష్కారాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు. అందుకే ఈ ప్రజా దర్బార్ ద్వారా నేరుగా ప్రజల వద్దకే పాలనను తీసుకువస్తున్నాము. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, సేవలు అందే వరకు విశ్రమించమని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు టిడిపి గొల్లపల శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ముక్కామల శివ, సీనియర్ టిడిపి నాయకులు మస్తాన్ షరీఫ్, అల్లం గోపి, మందపాటి ఆంధ్రియ, తహసిల్దార్ షేక్ సలీమా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, ఎంపీడీవో బి. బాబురావు పాల్గొన్నారు.


# పిల్లల ఆరోగ్యం, భద్రతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలి: బాపట్ల బాల సదనంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఆకస్మిక తనిఖీ

రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 06:
పిల్లల ఆరోగ్యం, భద్రతపై అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలి అని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చెప్పారు.బాపట్ల పట్టణంలోని బాల సదనాన్ని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన సదనంలోని వసతులను, రికార్డులను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న భోజన సదుపాయాలు, తాగునీరు, గదుల పరిశుభ్రతను ఎమ్మెల్యే క్షుణ్ణంగా పరిశీలించారు. బాల సదనంలోని పిల్లలతో ఆయన సరదాగా గడిపారు. వారికి అందుతున్న విద్యా బోధన, భోజనం నాణ్యత, ఇతర సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పిల్లలకు భరోసా ఇచ్చారు. సదనంలో మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని, పారిశుధ్యం విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిరుపేద పిల్లలకు అండగా ఉండి, వారికి మెరుగైన భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, బాల సదనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు గొల్లపల శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, అధికారులు అదనపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఇక నుంచి ఉచితంగానే పంపిణీ, బాలింతలకు మాత్రమే కాదు!




అమరావతి :గర్భిణీలకు ఏపీ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఇప్పటివరకు బాలింతలకు మాత్రమే ఇచ్చే ఎఫ్‌సీఎం ఇంజెక్షన్‌ను ఇక నుంచి గర్భిణీలకు కూడా అందించనున్నట్లు తెలిపింది. ఈ ఎఫ్‌సీఎం ఇంజెక్షన్‌ను పూర్తిగా ఉచితంగా ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గర్భధారణ సమయంలో రక్తహీనతతో బాధపడే మహిళలకు ఈ ఇంజెక్షన్‌ను ఇస్తారు. మరోవైపు.. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను కూడా తిరిగి అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్న సంగతి తెలిసిందే. అదే సమయంలో గర్భిణీలు, బాలింతలకు కూడా కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పలు సంక్షేమ పథకాలు అందిస్తోంది. తల్లీబిడ్డ ఆరోగ్యంగా ఉండాలని.. పుట్టిన బిడ్డ క్షేమం కోసం.. గర్భం దాల్చినప్పటి నుంచి గర్భిణీలకు కావాల్సిన అన్ని రకాల అవసరాలను తీర్చుతోంది. అయితే సాధారణంగా గర్భం దాల్చిన తర్వాత మహిళలకు వచ్చే అనేక రకాల ఆరోగ్య సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారించి వాటిని నివారించే ప్రయత్నాలు చేస్తోంది.ఇందులో భాగంగా రక్తహీనతతో బాధపడే గర్భిణీలకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్ చెప్పింది. ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజెక్షన్‌ను ఫ్రీగా అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ తాజాగా స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఈ ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ ఇంజెక్షన్‌ను కేవలం బాలింతలకు మాత్రమే అందిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాన్ని గర్భిణీలకు కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గర్భిణీలకు రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయి 10 గ్రాముల కంటే తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఈ ఇంజెక్షన్ అందించనున్నట్లు ఏపీ ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఒకటి లేదా రెండు ఇంజెక్షన్లతోనే గర్భిణీల రక్తంలో హీమోగ్లోబిన్ స్థాయిలు పెరిగి వారికి ఉన్న రక్తహీనత సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తోంది. అదే సమయంలో అవసరమైన గర్భిణీలకు ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పించనుంది. గతంలో ఉన్న తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను మళ్లీ అందుబాటులో తీసుకువచ్చినట్లు వెల్లడించింది.మరోవైపు.. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాలింతల కోసం 53,500 ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఈ ఇంజెక్షన్లను ఇప్పటికే ఆయా జిల్లాలకు కూడా పంపించింది. ప్రతి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)కి 80.. ఏరియా ఆస్పత్రులకు 175.. జిల్లా ఆసుపత్రులకు 400 చొప్పున ఈ ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను సరఫరా చేసింది.ఇదే సమయంలో గర్భిణీల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 18,500 ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను కూడా త్వరలోనే సంబంధిత జిల్లాలకు పంపించేదుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ స్పష్టం చేసింది. ఎఫ్‌సీఎం ఇంజెక్షన్లను గర్భిణీలకు ఎలా ఇవ్వాలి అనే అంశంపై త్వరలోనే జిల్లాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఈ ఎఫ్‌సీఎం ఇంజెక్షన్ తీసుకున్న గర్భిణీలకు హీమోగ్లోబిన్ స్థాయి 2 శాతం నుంచి 3 శాతం వరకు పెరిగినట్లు ఇప్పటికే ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు.

# భూమిని కోల్పోతామనే భయం లేదిక.. తెలంగాణ సర్కార్ కొత్త ప్లాన్..

అమరావతి :భూమి, బంగారం.. వీటికి వెలకట్టలేం. కష్ట సమయంలో ఇవే మనకు అండగా ఉంటాయి. భూమి ధర నానాటికీ పెరుగుతుంటంతో భూమిని వదులుకోవడానికి ఎవరూ ఇష్టపడరు. ఈ సెంటిమెంట్‌తోపాటు.. ప్రభుత్వం ఇచ్చే పరిహారం తక్కువగా ఉండటం వల్ల ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాల కోసం భూమిని సేకరించడం కష్టంగా మారుతోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు తెలంగాణ సర్కారు కొత్త ప్రయత్నాలు చేస్తోంది. నిర్వాసితులకు భూమికి బదులుగా ఆ ప్రాంతంలోనే భూమిని ఇచ్చేలా ప్లాన్ రూపొందిస్తోంది.రహదారి విస్తరణ, కొత్త ప్రాజెక్టులు, నూతన పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ అనివార్యం. పరిశ్రమల ఏర్పాటుకు, రోడ్ల విస్తరణకు భూములు తీసుకున్నప్పుడు ఇచ్చే పరిహారం మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువగా ఉంటుంది. అంతే కాకుండా.. అనతి కాలంలోనే ఆ ప్రాంతంలో భూముల విలువ మరింతగా పెరుగుతుంది. దీంతో రెండు విధాలా నష్టపోతామనేది నిర్వాసితుల భయం. అందుకే తమ భూమిని ఇచ్చేది లేదంటూ.. రైతులు ఆందోళనలు చేస్తుంటారు. కొందరైతే భూసేకరణను అడ్డుకోవడానికి కోర్టులను సైతం ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వానికి భూసేకరణ కష్టంగా మారడంతోపాటు అభివృద్ధి సైతం కుంటుపడుతోంది.ఈ సమస్యకు పరిష్కారంగా తెలంగాణ సర్కార్ ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ఈ విధానంలో ప్రభుత్వం ఓ ప్రాజెక్ట్ ఏర్పాటుకు అవసరమైన భూమి కంటే ఎక్కువ మొత్తంలో భూమిని తీసుకుంటుంది. కొంత భూమిని ఉద్దేశించిన అవసరాలకు వాడుకొని, మిగతా ల్యాండ్‌ను డెవలప్ చేసి భూమిని ఇచ్చిన రైతులకు తిరిగి ఇచ్చేయనుంది. దీని వల్ల ప్రాజెక్టుల కోసం భూములు ఇచ్చిన వారికి అభివృద్ధి ఫలాలు దక్కుతాయి. గతంలో కోల్పోయిన భూమి కంటే.. ప్రభుత్వం ఇచ్చే ల్యాండ్ చిన్నదే అయినప్పటికీ, విలువ పరంగా ఎక్కువ ఉంటుంది. కాబట్టి భూమిని ఇవ్వడానికి రైతులు ధైర్యంగా ముందుకొస్తారు.ఉదాహరణకు రోడ్డు నిర్మాణంలో ఓ రైతు రెండెకరాల పొలాన్ని కోల్పోయాడనుకుంటే.. ప్రభుత్వం అతడికి ఆ ప్రాంతంలోనే డెవలప్ చేసిన స్థలం ఇస్తుంది. రైతు రెండు ఎకరాలు ఇస్తే.. ప్రభుత్వం ఇచ్చే భూమి అందులో 40-50 శాతం వరకు ఉంటుంది. అయితే ఇది డెవలప్ చేసిన భూమి కావడంతో మంచి ధర లభిస్తుంది.చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల దగ్గర్నుంచి భూమిని తీసుకోవడం కోసం ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అనుసరించింది. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు డెవలప్ చేసిన కమర్షియల్ ప్లాట్లు, రెసిడెన్షియల్ ప్లాట్లు ఇస్తామని హామీ ఇచ్చింది. అంతే కాకుండా వారికి ఏటా కౌలు కూడా చెల్లిస్తోంది.పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు ఇప్పటికే ఈ విధానంలోనే భూములను తీసుకుంటున్నాయి. అక్కడి ప్రజలు భూములు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయడం లేదు. ఈ రాష్ట్రాల్లో ల్యాండ్ పూలింగ్ అమలు చేస్తున్న తీరును పరిశీలించి.. మన అవసరాలకు తగ్గట్టు ఏమైనా మార్పులు చేయడంతోపాటు.. ప్రజలకు మరింత మేలు చేసేలా తెలంగాణలో ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్మెంట్ డ్రాఫ్ట్‌ను రూపొందిస్తున్నారు.తెలంగాణలోనూ గత ప్రభుత్వం 2017లోనే ఈ తరహా ప్రయత్నాలు చేసింది. తెలంగాణ భూసమీకరణ పథకాన్ని తీసుకొచ్చింది. జీవో నంబర్ 121 ద్వారా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. ఉప్పల్ భగాయత్, ప్రతాప సింగారం లాంటి హెచ్‌ఎండీఏ ప్రాంతాల్లో ఈ ల్యాండ్ పూలింగ్ విధానంలోనే భూములను డెవలప్ చేశారు. అయితే నిబంధనల కారణంగా ఈ పథకం ఆదరణ పొందలేకపోయింది.ల్యాండ్ పూలింగ్ ఏరియా డెవలప్‌మెంట్ ముసాయిదాకు సంబంధించిన నిబంధనల రూపకల్పన కోసం హెచ్‌ఎండీఏ ఓ కన్సల్టెన్సీకి బాధ్యతలు అప్పగించింది. ముందుగా హెచ్‌ఎండీఏ పరిధిలో ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అమలు పరిచి.. తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# ఏపీలో మహిళలకు గుడ్‌న్యూస్.. రూ.50వేలు కట్టాల్సిన పనిలేదు, పూర్తిగా ఉచితం.. త్వరపడండి




అమరావతి :ఏపీ ప్రభుత్వం మహిళల కోసం మరో పథకాన్ని తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఎగ్‌మార్ట్‌లకు అవకాశం కల్పిస్తోంది. రూపాయి కట్టకుండా రూ.50వేలు విలువైన కార్ట్, ఇతర వస్తువులు అందజేస్తారు. అంతేకాదు వీరికి శిక్షణ కూడా ఉంటుంది. ఈ మేరకు మెప్మా నెక్‌తో ఒప్పందం కూడా చేసుకుంది. ఆసక్తి ఉన్న మహిళలకు ఎగ్‌మార్ట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో మార్ట్‌లు ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, డ్వాక్రా మహిళలకు ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. వారిక అవసరమైన రుణాలు కూడా అందిస్తోంది.. సొంతంగా వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తోంది. తాజాగా మహిళలకు ఉపాధి కల్పించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థికంగా ఎదిగేలా నగరాలు, పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌లు ఏర్పాటు చేసుకునేలా సాయం అందిస్తోంది. మెప్మా సాయంతో ఎగ్‌మార్ట్‌లతో మహిళలకు చేయూత అందిస్తున్నారు. మహిళలు రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా మెప్మా ద్వారా అవసరమైనవి సమకూర్చుతారు. అటు గుడ్ల వినియోగం పెంచడంతో పాటుగా ఇటు మహిళలు కూడా ప్రయోజనం పొందేలా ప్లాన్ చేశారు.ఏపీ ప్రభుత్వం పేద మహిళల ఉపాధి కోసమే ఈ ఎగ్ మార్ట్‌లను తీసుకొచ్చింది. ఈ మేరకు ఒక్కో జిల్లాకు పది చొప్పున ఎగ్‌మార్ట్‌లను ప్లాన్ చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 260 మార్ట్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు. ఒక్కో మార్ట్‌కు ఎన్‌ఈసీసీ (నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ) రూ.50 వేలు నిధులు ఇస్తారు. రూ.35 వేలతో కార్ట్ (బండి), ఇతర సామాగ్రికి కేటాయిస్తారు.. మరో రూ.15 వేల విలువైన గుడ్లు ఇస్తారు. ఈ గుడ్లతోపాటు మరికొన్ని ఆహార పదార్థాలను తయారు చేసి విక్రయించేలా ప్లాన్ చేశారు. మెప్మా ప్రధానంగా స్వయం సహాయక సంఘాల సభ్యుల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. వీరిలో కూడా ఇప్పటి వరకు ఉపాధి లేని వాళ్లు, ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇస్తారు. ఈ ప్రక్రియను ఈ నెలాఖరుకు పూర్తిచేసి మార్చి నెలలో ప్రారంభించాలని భావిస్న?న్నారు.మెప్మా నెక్‌తో ఒప్పందం చేసుకుని.. గుడ్లతో పాటుగా బండి (కార్ట్), వంట సామాగ్రి సమకూర్చుతున్నారు. ఈ ఎగ్‌మార్ట్‌లను మెయిన్ రోడ్లు, ముఖ్యమైన కూడళు వంటి రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తారు. ఆసక్తి ఉన్నవారు ఈ ఎగ్‌మార్ట్ కోసం 15 అంశాలకు ఓకే చెబుతూ స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వాల్సి ఉంటుంది. ఆధార్, అడ్రస్, బ్యాంక్ అకౌంట్ వివరాలు, విద్యార్హత, ఏదైనా వ్యాపార అనుభవం ఉందా, శిక్షణ తీసుకుంటామని ఒప్పుకుంటూ ధ్రువీకరించాలి. ఈ ఎగ్‌మార్ట్‌లను ప్రధానంగా ఉత్పత్తి, తయారీలో అనుభవం ఉన్న డ్వాక్రా గ్రూపుల్లోని ఒంటరి మహిళలకు ప్రాధాన్యం ఇస్తారుఈ ఎగ్‌మార్ట్‌ల ద్వారా రోజువారీ గుడ్లను విక్రయించొచ్చు.. అలాగే మార్ట్ నిర్వహణతో పాటుగా పరిశుభ్రంగా ఉంచుకోవడం.. మార్ట్‌ను వినియోగం విషయంలో బాధ్యతగా ఉండేవారిని ఎంపిక చేస్తారు. వీరికి ముందుగా శిక్షణ ఉంటుంది.. వ్యాపారం ఎలా చేయాలి, ఫుడ్ ఎలా తయారు చేయాలి వంటివి నేర్పిస్తారు. ఆ తర్వాత వీరికి ఎగ్‌మార్ట్‌లు, ఇతర సామాగ్రిని కేటాయిస్తారు. ఆసక్తి ఉన్నవారు ఎగ్‌మార్ట్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. మరిన్ని వివరాలకు దగ్గరలోని మెప్మా కార్యాలయంలోని కాని అధికారుల్ని కూడా స్పందించాలని సూచిస్తున్నారు. ఎంపికైన వారికి రూ.50 వేల విలువైన కార్ట్, సామాగ్రిని నెక్ అందజేస్తుంది. ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు నగరాలు, పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌లను ఏర్పాటు చేశారు.

# ఏపీలో వారి ఒక్కొక్కరికి రూ.10 లక్షలు.. ఉచితంగానే, వెంటనే దరఖాస్తు చేసోక్కండిలా



అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు శుభవార్త చెప్పింది. ప్రమాదంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద ఈ సాయం అందుతుంది. చేపలు పట్టే లైసెన్స్ ఉన్నవారు, సహకార సంఘ సభ్యులు ఈ పథకానికి అర్హులు. ఇది మత్స్యకారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారులకు తీపికబురు చెప్పింది.. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచేందుకు చర్యలు చేపట్టింది. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) కింద, ప్రమాదంలో మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు అందించే బీమా మొత్తాన్ని గణనీయంగా పెంచి ంది. ఈ నిర్ణయంతో, కష్టకాలంలో ఉన్న మత్స్యకార కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. చేపలు పట్టే సమయంలో జరిగే ప్రమాదాలు మత్స్యకారుల జీవితాలు కష్టాల్లోకి నెట్టేస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో, పెంచిన బీమా మొత్తం వారి కుటుంబాలకు కొంత ఊరటనిస్తుంది.ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) అనేది మత్స్య సంపదను అభివృద్ధి చేయడానికి, మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ఉద్దేశించిన పథకం. ఈ పథకం కింద, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రమాద బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం ఈ దిశగా ఒక ముఖ్యమైన అడుగు. సాధారణ మరణాలు లేదా ఇతర ప్రమాదాల వల్ల మరణించిన మత్స్యకారుల కుటుంబాలకు కూడా కార్మిక శాఖ ద్వారా రూ.2 లక్షల పరిహారం అందిస్తారు. ఈ రెండు రకాల సహాయం మత్స్యకార కుటుంబాలకు అండగా నిలుస్తుంది.మత్స్యకారుల సంక్షేమానికి ఉద్దేశించిన పీఎంఎంఎస్‌వై పథకం కింద ప్రయోజనాలు పొందాలంటే, మత్స్యకార సహకార సంఘంలో సభ్యులై ఉండాలి. చేపల వేట లైసెన్స్ కలిగి ఉన్నవారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. సముద్రంలో చేపలు పట్టే బోట్లలో పనిచేసేవారు మత్స్యశాఖ అధికారుల వద్ద తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఈ పథకం ద్వారా లబ్ధి పొందడానికి, మత్స్యకారుల ఆధార్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, పంచనామా పత్రం, రేషన్ కార్డు, మత్స్యకార సహకార సంఘం ధ్రువీకరణ పత్రం, మరియు సంఘం తీర్మాన పత్రాలను జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో లేదా రైతు సేవా కేంద్రాలలో సమర్పించాలి.మత్స్యశాఖ అధికారులు ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఈ పీఎంఎంఎస్‌వై పథకం మత్స్యకారుల జీవితాలను మెరుగుపరచడానికి ఉద్దేశించబడింది. దీని ద్వారా వారికి ఆర్థిక సహాయం అందుతుంది. మత్స్యశాఖ అధికారులు ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు. ఇది మత్స్యకారుల సంక్షేమానికి ఒక మంచి అవకాశం. ఈ పథకం గురించి మరింత సమాచారం కోసం మీరు మీ స్థానిక మత్స్యశాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. అంతేకాదు ప్రభుత్వం మత్స్యకారులకు ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. అలాగే రాయితీలపై బోట్లు, అవసరమైన పరికరాలను, వలలు, ఇంజిన్లు, ఇతర వస్తువుల్ని కూడా ఇస్తోంది.. తాజాగా బీమాను పెంచింది.

# శివరాత్రికి శ్రీశైలం వెళ్లే భక్తులకు పండగే.. అరగంటలోనే దర్శనం, వారికి మాత్రం గంటన్నరలో!



అమరావతి : శ్రీశైలంలో ఈ నెల 8 నుంచి 18 తేదీ వరకు శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా త్వరగా దర్శనం పూర్తయ్యేలా ప్లాన్ చేశారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈవో శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు అరగంట నుంచి గంటన్నరలోపు దర్శనం చేసుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఈవో తెలిపారు.శ్రీశైల మల్లన్న క్షేత్రం మహాశివరాత్రికి ముస్తాబవుతోంది. ఈ నెల 8న ప్రారంభంకాబోతున్న ఆ శివయ్య బ్రహ్మోత్సవాల కోసం అధికారులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు సూచనలతో సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇస్తామని.. భక్తులు త్వరగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేశామంటున్నారు ఆలయ ఈవో శ్రీనివాసరావు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని.. అయితే అతిశీఘ్ర (రూ.500), శీఘ్ర దర్శనం (రూ.300) టికెట్లు కొనుగోలు చేసిన భక్తులకు మాత్రం తీపికబురు చెప్పారు. వీరు కేవలం అరగంటలోనే దర్శనం చేసుకునేలా ప్లాన్ చేశామన్నారు. ఉచిత దర్శనం భక్తులు కేవలం 40 నిమిషాల నుంచి గంటన్నరలోపే దర్శనం పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు.క్యూలైన్ల సంఖ్యను పెంచి.. బ్రహ్మోత్సవాల సమయంలో గంటకు 6 వేల నుంచి 7 వేలమంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో శివ దీక్ష భక్తులకు స్పర్శ దర్శనం ఉంటుంది తెలిపారు. భక్తులు శ్రీశైలం ఆలయ వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. శ్రీశైలం వచ్చే భక్తులు వన్‌స్టాప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తున్నారు.. అక్కడ సమాచారం మొత్తం అందుబాటులో ఉంటుందంటున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రోటోకాల్ దర్శనానికి వచ్చేవారికి మూడుసార్లు మాత్రమే అవకాశం కల్పించారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు.. మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు.. రాత్రి 7 నుంచి 7.30 గంటల సమయంలో మాత్రమే రావాలని సూచిస్తున్నారు.మల్లన్న ఆలయం చుట్టుపక్కల భక్తుల కోసం టెంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భక్తుల కోసం గదులు, సత్రాలు అందుబాటులో ఉంటాయంటున్నారు ఈవో. శివ దీక్షలు స్వీకరించి ఇరుముడులతో వచ్చే భక్తుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.. వీరిని త్వరగా దర్శనానికి పంపించేలా ఏర్పాట్లు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులకు మొబైల్ సిగ్నల్స్ సమస్యలు రాకుండా ఆయా కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి టవర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే చిన్నపిల్లల భద్రత కోసం వారి చేతులకు రిస్ట్ బ్యాండ్‌లు కడతారు.. దానిపై ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. శ్రీశైలంలో 12 హెల్ప్ డెస్క్‌లు, 10చోట్ల వైద్యం కోసం శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. వాహనాలు పార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా 40 ఎకరాల విస్తీర్ణంలో 12 చోట్ల ఏర్పాట్లు చేశారు. ఆలయం తరఫు నుంచి 12 బస్సులు, బ్యాటరీ వాహనాలు 6, కమాండర్ జీపులు 4 అందుబాటులో ఉంచుతారు. ఉచితంగా నడిచే బస్సలు 12 చోట్ల ఆగుతాయి.. భక్తులు ఈ బస్సుల్లో ఆలయానికి వెళ్లొచ్చు.శ్రీశైలం బ్రహ్మోత్సవాల సమయంలో 3వేలమంది పోలీసులు విధుల్లో ఉంటారు.. కెమెరాలు, డ్రోన్లతో నిఘా పెడతారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తారు. భక్తుల నదిలో స్నానం చేసే ప్రాంతంలో వారి రక్షణ కోసం 72మంది గజ ఈతగాళ్లను కూడా నియమించారు. ముందస్తు జాగ్రత్తగా భక్తులు స్నానాలు చేసేచోట ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 18 చోట్ల షవర్స్ ఏర్పాటు చేశారు. భక్తులకు శివ సేవకులు సేవలు అందిస్తారు. బ్రహ్మోత్సవాల కోసం 38 లక్షలు అందబాటులో ఉంచాలని నిర్ణయించారు. లడ్డూ ప్రసాదం విక్రయించేందుకు 30 కౌంటర్లు అందుబాటులో ఉంటాయి.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# 4 వారాల్లో ప్రక్రియ పూర్తి చేయండి..




హైదరాబాద్:తెలంగాణ డీజీపీ నియామక ప్రక్రియను 4 వారాల్లో పూర్తి చేయాలని.. సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకంపై దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. డీజీపీగా శివధర్ రెడ్డిని నియమించడాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. వాదనలు విన్న తర్వాత విచారణను ముగించింది. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రభుత్వం, యూపీఎస్సీకి ఆదేశాలు ఇచ్చింది.తెలంగాణ పోలీస్ బాస్‌గా శివధర్ రెడ్డి నియామకాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి నియామకాన్ని తెలంగాణ హైకోర్టు సమర్థిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ.. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) సుప్రీంకోర్టు ను ఆశ్రయించింది. డీజీపీ నియామకాన్ని సస్పెండ్ చేయాలని పిటిషన్ దాఖలు చేయగా.. దానిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తాజాగా వాదనలు విని.. విచారణను ముగించింది.ఈ క్రమంలోనే పూర్తిస్థాయి డీజీపీ నియామక ప్రక్రియను 4 వారాల్లో పూర్తి చేయాలని యూపీఎస్సీతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ డీజీపీ నియామక ప్రక్రియను యూపీఎస్సీ, తెలంగాణ సర్కార్ కలిసి సమన్వయంతో నిర్వహించాలని స్పష్టంగా ఆదేశించింది. ఈ విషయంలో హైకోర్టు తీర్పును సుప్రీం న్యాయస్థానం సవరించింది. గత ఏప్రిల్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని యూపీఎస్సీ సహా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.4 వారాల్లో డీజీపీ నియామకంపై యూపీఎస్సీ.. తగిన సిఫారసులు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అధికారుల యోగ్యత ఆధారంగా ఈ సిఫారసులు ఉండాలని స్పష్టం చేసింది. ప్రతిపాదిత డీజీపీల పేర్లను యూపీఎస్సీకి సరైన సమయానికి పంపించడంలో తెలంగాణ సహా దేశంలోని చాలా రాష్ట్రాలు ఆలస్యం చేస్తున్నాయని తేల్చి చెప్పింది. ఇలా రాష్ట్రాలు చేస్తున్న ఆలస్యం కారణంగా మెరిట్ ఉన్న అధికారులకు అన్యాయం జరుగుతోందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.తాత్కాలిక డీజీపీలను నియమించే పేరుతో రెగ్యులర్ డీజీపీని రాష్ట్రాలు నియమించడం లేదని.. రాష్ట్రాలు ప్రతిపాదనలు ఆలస్యం చేస్తే త్వరగా ప్రతిపాదనలు పంపాలని అన్ని రాష్ట్రాలకు యూపీఎస్సీ లేఖలు రాయాలని హితవు పలికింది. రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదనలు సకాలంలో పంపించకపోతే యూపీఎస్సీ సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. డీజీపీల నియామకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతగా వ్యవహరించకపోతే తగిన పరిణామాలు ఎదుర్కొక తప్పదని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరికలు చేసింది.

# వేములవాడకు వెళ్తే పదవి పోతుందా..? ఆ సీఎంలకు షాక్..

కరీంనగర్ : జిల్లా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. వేములవాడకు రావాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆహ్వానం పలకగా.. అక్కడికి వెళ్తే పదవి పోతుందని కొందరు సీఎంకు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన సీఎం.. వేములవాడకు వెళ్తే పదవి పోతుందని కొందరు చెబుతున్నారని.. అయితే అది నిజం కాదని తాను నిరూపించేందుకు.. త్వరలోనే వేములవాడలో పర్యటిస్తానని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వేములవాడ పదవీ గండం అంశం తెర మీదకు వచ్చింది.దక్షిణ కాశీగా పిలిచే వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం చాలా పవర్‌ఫుల్. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న ఈ వేములవాడ అత్యంత ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రంగా విరాజిల్లుతోంది. కాశీ తర్వాత అంతటి ప్రాముఖ్యత కలిగిన క్షేత్రం కావడంతో దీన్ని దక్షిణ కాశీగా పిలుస్తారు. శివునితో పాటు విష్ణువు ఆలయాలు కూడా ఉండటంతో వేములవాడను హరిహర క్షేత్రం అని కూడా అంటారు. అయితే ఇంతటి శక్తివంతమైన ఆలయానికి వెళ్లాలంటే మాత్రం రాజకీయ నాయకులు జంకుతుంటారు. ఎందుకంటే.. ఈ వేములవాడకు వెళ్లిన కొందరు నేతలు.. ఆ తర్వాత కొన్ని రోజులకే పదవిని కోల్పోవడంతో.. చాలా మంది అక్కడికి వెళ్లేందుకు ఆసక్తి చూపించరు.అయితే ఇప్పుడు ఈ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి .. ఇవాళ కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా చొప్పదండిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి.. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. ఇందులో భాగంగానే వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.. సీఎం రేవంత్ రెడ్డిని వేములవాడకు రావాలని కోరారు.ఈ నేపథ్యంలోనే సీఎంకు సన్నిహితంగా ఉండే వారు ఒక ఆసక్తికరమైన విషయాన్ని చెప్పారు. వేములవాడకు వెళ్లొద్దని.. అక్కడికి వెళ్తే తర్వాత పదవి పోతుందని ఆయన చెవిలో చెప్పారు. ఇప్పటికే ఇలాంటి అనుభవం చాలా మందికి జరిగిందని కూడా చెప్పారట. అయితే ఈ విషయాన్ని స్వయంగా చొప్పదండిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయటపెట్టారు. వేములవాడకు వెళ్తే పదవి పోతుందని చెబితే విని తాను షాక్ అయ్యానని చెప్పారు. అలా ఎందుకు జరుగుతుందని అన్నారు. తాను తప్పకుండా వేములవాడకు వెళ్తానని.. ఈ ప్రచారం తప్పు అని త్వరలోనే నిరూపిస్తానని తేల్చి చెప్పారు.ఈ సందర్భంగా వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం రూ.150 కోట్లు ఇస్తానని గతంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించి మోసం చేశారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.150 కోట్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం వేములవాడలో ఆలయ పునర్నిర్మాణ పనులు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

పదవి పోతుందనే సెంటిమెంట్ దేనికి?

వేములవాడ రాజన్నను దర్శించుకున్న తర్వాత.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులుగా పని చేసిన పలువురు నేతలు సీఎం పీఠాన్ని కోల్పోయారు. వీరు తమ పదవీ కాలం పూర్తి కాక ముందే కుర్చీ నుంచి దిగిపోవడం లేదా తర్వాతి ఎన్నికల్లో ఓటమి పాలు కావడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రులుగా వ్యవహరించిన టి. అంజయ్య, భవనం వెంకట్రామ్, కోట్ల విజయభాస్కర్ రెడ్డి లాంటి నేతలు వేములవాడ వెళ్లిన తర్వాత తమ పదవులు కోల్పోయారని రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరిగింది.వేములవాడను సందర్శించిన కొన్నాళ్లకే ఎన్టీఆర్ సైతం ఆటంకాలను ఎదుర్కొన్నారు. మర్రి చెన్నారెడ్డి వేములవాడ వెళ్లొచ్చాక పదవి నుంచి దిగిపోవాల్సి వచ్చిందని చెబుతారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర రెడ్డి లాంటి నేతలు ఈ సెంటిమెంట్ కారణంగానే సీఎంగా పని చేసిన కాలంలో వేములవాడ ఆలయానికి వెళ్లలేదని కొందరు చెబుతుంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి.. వేములవాడ ఆలయాన్ని సందర్శించుకున్న తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ వేగవంతమైంది. 2021లో కేసీఆర్ వేములవాడను సందర్శించారు. తర్వాతి ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. ఈ నేపథ్యంలోనే అక్కడికి వెళ్లాలంటేనే ఆ తర్వాత నేతలు భయపడుతున్నారు.

# మేడారం ముగిసింది.. తెలంగాణలో మరో మహాజాతర రెడీ.. ఈనెల 15 నుంచి మూడు రోజుల పాటు..!

హైదరాబాద్: రాష్ట్రంలో మరో మహాజాతరకు వేళయింది. ఇటీవలె మేడారం జాతర సక్సెస్‌ఫుల్‌గా పూర్తి కాగా.. మరో జాతర రెడీ అయింది. ఏడుపాయల జాతరకు సంబంధించి షెడ్యూల్ విడుదలైంది. ఈనెల 15వ తేదీ నుంచి 3 రోజుల పాటు మహాశివరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఏడుపాయల జాతర కోసం.. జిల్లా యంత్రాంగం, ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తోందిఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారం మహాజాతర విజయవంతంగా పూర్తి అయిన సంగతి తెలిసిందే. రెండున్నర కోట్లకు పైగా భక్తులు.. మేడారం తరలివచ్చి సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు మరో జాతర వచ్చేసింది. రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అత్యంత వైభవంగా జరిగే మరో జాతరగా గుర్తింపు పొందిన ఏడుపాయల వనదుర్గాభవాని మాత మహా జాతరకు షెడ్యూల్ విడుదల అయింది. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వద్ద జరిగే ఈ జాతరకు లక్షలాది మంది భక్తులు రాష్ట్రం నలుమూలల నుంచి తరలిరానున్నారు.మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి మధ్యలో వెలిసిన ఆ వనదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 15వ తేదీ నుంచి 17వ తేదీ వరకు 3 రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా యంత్రాంగం.. ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఏడుపాయల వద్ద మంజీరా నది.. ఏడు పాయలుగా విడిపోయి.. వనదుర్గమ్మ అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహిస్తుంది. ఈ పవిత్ర క్షేత్రానికి ప్రతీ సంవత్సరం లక్షలాది మంది భక్తులు వచ్చి దర్శించుకుంటారు.ఈసారి ఏడుపాయల మహాజాతరలో భాగంగా తొలిరోజు మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని.. భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. ఆ తర్వాత వనదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుంటారు. ఇక రెండో రోజైన ఫిబ్రవరి 16వ తేదీన ఏడుపాయల జాతరలోనే అత్యంత ముఖ్యమైన ఘట్టమైన బండ్ల ఉత్సవాన్ని అత్యంత కోలాహలంగా నిర్వహించనున్నారు.ఈ బండ్ల ఉత్సవానికి.. ఏడుపాయల చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించి తీసుకువస్తారు. వాటిని ఆలయ చుట్టూ ప్రదర్శనగా తిప్పుతూ తమ మొక్కులు చెల్లించుకుంటారు. ఇక జాతర చివరి రోజైన ఫిబ్రవరి 17వ తేదీన రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగియనుంది.ఇక ఈ ఏడుపాయల జాతరకు కేవలం స్థానిక మెదక్



జిల్లా నుంచి మాత్రమే కాకుండా సిద్దిపేట, సంగారెడ్డి, నిజామాబాద్, వికారాబాద్, కామారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్ నుంచి కూడా భక్తులు వస్తారు. తెలంగాణ నుంచి మాత్రమే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల భక్తులు కూడా లక్షల్లో తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే వారందరికీ.. ఎలాంటి ఇబ్బందులు రాకుండా వాటిని అనుగుణంగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఏడుపాయల జాతర కు వచ్చే భక్తులు స్నానాలు చేసే సమయంలో వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా మంజీరా నదిలోకి సరిపడినన్నీ నీటిని విడుదల చేయడంతో పాటు.. ఘాట్ రోడ్లకు మరమ్మతులు, నీళ్లలో బారికేడ్లను నిర్మించడం.. ఆలయ పరిసరాల్లో తాగునీటి సరఫరాపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఏడుపాయల జాతర కోసం వచ్చే భక్తుల కోసం తెలంగాణ ఆర్టీసీ.. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి స్పెషల్ బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి.. పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేయనున్నారు.

# మేడారం హుండీల లెక్కింపు.. డబ్బులతో పాటుగా ఆ లెటర్లు , ఏం రాసి ఉందంటే!

హైదరాబాద్:మేడారం మహా జాతర ముగసింది.. ఇక హుండీల



లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైంది. హన్మకొండలో ఉన్న టీటీడీ కళ్యాణ మండపంలో మంత్రి కొండా సురేఖ ఈ ప్రక్రియను ప్రారంభించారు. ఈసారి మేడారం జాతరలో మొత్తం 788 హుండీలు ఏర్పాటు చేశారు. తొలి రోజు 125 హుండీల లెక్కింపు పూర్తి చేశారు.. ఈ హుండీల లెక్కింపు ప్రక్రియకు దాదాపు 10 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది అంటున్నారు.తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర ముగిసింది. ఈ క్రమంలో జాతర హుండీల లెక్కింపు ప్రారంభమైంది. హన్మకొండలోని టీటీడీ కళ్యాణమండపంలో హుండీల లెక్కింపును దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. లెక్కింపు ప్రక్రియను స్పెషల్ ఆఫీసర్ ఈ కృష్ణప్రసాద్, దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ సునీత, మేడారం ఈవో వీరస్వామిలు దగ్గరుండి పర్యవేక్షించారు. మేడారం జాతరలో మొత్తం 828 హుండీలకు గాను 125 హుండీలను తెరిచి లెక్కించారు. ఈ 125 హుండీల ద్వారా రూ.2,49,65,000 ఆదాయం సమకూరింది.మేడారం మహా జాతర హుండీల్లో డబ్బులతో పాటుగా బంగారు, వెండి ఉంది. అంతేకాదు విదేశీ కరెన్సీతో పాటుగా రద్దు చేసిన రూ.1000, రూ.500నోట్లు కూడా ఉన్నాయి. అంతేకాదు హుండీల్లో ప్రేమలేఖలు, ఆస్తి తగాదాల పరిష్కరించేలా చూడాలి అంటూ వన దేవతలకు వినతులు కూడా రావం విశేషం. 125 హుండీలు లెక్కింపు పూర్తి చేయగా.. మిగిలిన 703 హుండీల లెక్కింపు కొనసాగనుంది. ఈ మొత్తం హుండీ లెక్కింపునకు దాదాపు 10 రోజుల సమయం పడుతుందని చెబుతున్నారు అధికారులు. ఆ తర్వాతే మొత్తం ఆదాయం ఎంతో తెలుస్తుందని చెబుతున్నారు. హుండీల లెక్కింపులో దేవాదాయ శాఖ నుంచి 200 మంది ఉద్యోగులతో పాటుగా సేవా సమితి నుంచి 300 మంది వాలంటీర్లు కూడా ఉన్నారు. అయితే మేడారం జాతర హుండీల ద్వారా వచ్చిన మొత్తం ఆదాయంలో 33 శాతం వాటాను పూజారులకు అందజేస్తారు. గత జాతరలో రూ.13 కోట్లు ఆదాయం వచ్చిందని.. ఇప్పుడు దానికి 3 రెట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉంటే.. వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాకారం దగ్గర రెండు రాతి దిమ్మెలు తొలగిపోయాయి. అయితే ఆ రెండు దిమ్మెలను తిరిగి అదే చోట మళ్లీ అమర్చారు. జాతర సమయంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టడంతో గద్దెల దగ్గర వలయాకారంలో రాతి కడీలపై పెట్టిన పక్కకు కదిలాయి. ఈ మేరకు వాటిని తీసి పక్కన పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై మీడియాలో కథనాలు రావడంతో.. గద్దెల ప్రాంగణాన్ని రూపకల్పన చేసిన డాక్టర్ మైపతి అరుణ్‌కుమార్ టీమ్ మేడారం వచ్చారు. అక్కడ కూలీల సాయంతో వాటిని తిరిగి అదే స్థానంలోకి చేర్చి పడిపోకుండా జిగురు కూడా పూశారు.

# హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. నగరానికి యాపిల్ స్టోర్ వచ్చేస్తోంది.. రేవంత్ రెడ్డి ప్లానింగ్ అదిరిపోయింది..!

హైదరాబాద్:హైదరాబాద్‌కు మరో అంతర్జాతీయ సంస్థ రానుంది. నగరంలోనే తొలి యాపిల్ రిటైల్ స్టోర్ ఏర్పాటు కానుంది. ఈ యాపిల్ రిటైల్ స్టోర్ కోసం భారీగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. అయితే ఈ యాపిల్ రిటైల్ స్టోర్‌ను 2027 మొదట్లో ప్రారంభించనున్నారు. ఇప్పటికే దేశంలోని పలు మెట్రో నగరాల్లో యాపిల్ రిటైల్ స్టోర్స్ సేవలు అందిస్తున్నాయి. హైదరాబాద్‌లో నిర్మించే టీ-స్క్వేర్స్‌లో ఈ యాపిల్ రిటైల్ స్టోర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు అంతర్జాతీయ సంస్థలు, వాటి బ్రాంచ్‌లు క్యూ కడుతున్నాయి. ఇప్పటికే గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ సహా ఎన్నో టెక్ కంపెనీలు.. హైదరాబాద్ నుంచి సేవలు అందిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే నగరంలోనే మొట్టమొదటి యాపిల్ రిటైల్ స్టోర్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఐఫోన్ తయారు చేసే ఈ యాపిల్ సంస్థకు సంబంధించిన రిటైల్ స్టోర్ ఇప్పుడు హైదరాబాద్‌లో అడుగుపెట్టనుంది. ఇక ఈ యాపిల్ రిటైల్ స్టోర్ కోసం అందులో పనిచేసేందుకు ఉద్యోగుల కోసం యాపిల్ సంస్థ త్వరలోనే రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రారంభించనంది.హైదరాబాద్ రిటైర్ స్టోర్‌లో యాపిల్ స్టోర్ లీడర్, సీనియర్ మేనేజర్ పోస్టుల కోసం ఇప్పటికే రిక్రూట్‌మెంట్‌ను యాపిల్ సంస్థ మొదలుపెట్టింది. 2027 ఆరంభంలో హైదరాబాద్ నగరంలో యాపిల్ రిటైల్ స్టోర్ ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే ఒక ఏడాది ముందు నుంచే అర్హత ఉన్న వారి



కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. మన దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ, బెంగళూరు, ముంబై, పుణేలో ఇప్పటికే యాపిల్ రిటైల్ స్టోర్స్ ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్‌లో కూడా 2027 మార్చి నాటికి యాపిల్ రిటైల్ స్టోర్ కార్యకలాపాలు మొదలయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ముంబైలో రెండో స్టోర్‌ను కూడా ప్రారంభించే దిశగా యాపిల్ కసరత్తు చేస్తోంది.అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఉన్న టైమ్స్ స్క్వేర్ తరహాలో హైదరాబాద్ నగరంలోనూ టీ స్క్వేర్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో ఐటీ హబ్ అయిన రాయదుర్గంలో టీ స్క్వేర్ పేరుతో ఒక భారీ టవర్‌ను రేవంత్ రెడ్డి సర్కార్ నిర్మించనుంది. ఈ బిల్డింగ్ లోనే యాపిల్ రిటైల్ స్టోర్ ఓపెన్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ఇది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు.ఇక ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రస్తావించారు. అదే సమయంలో 24 గంటల పాటు టీ స్క్వేర్ పనిచేసే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అందులో యాపిల్ లాంటి ఇంటర్నేషనల్ బ్రాండ్లు కూడా తమ అవుట్‌లెట్లు ఏర్పాటు చేసుకునేలా వారికి ప్రోత్సాహం కల్పించాలని పేర్కొన్నారు. ఇక టీ స్క్వేర్‌లో పార్కింగ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని.. యుటిలిటీ జోన్‌ను కూడా ఏర్పాటు చేయాలని వెల్లడించారు.టీ స్క్వేర్ హైదరాబాద్‌కు రావడం వల్ల నగరానికి వచ్చే పర్యాటకుల సంఖ్యను భారీగా పెంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఇందులో భాగంగానే టీ స్క్వేర్‌ను.. హైదరాబాద్ నగరంలోనే కీలక డెస్టినేషన్‌గా అభివృద్ధి చేయాలని టీజీఐఐసీ ఆలోచిస్తోంది. టీ స్క్వేర్ వల్ల టూరిస్ట్‌లకు అద్భుతమైన అనుభూతి కలగడం మాత్రమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయం కూడా సమకూరుతుందని భావిస్తోంది. ఆ టీ స్క్వేర్‌లో ఏర్పాటు చేసే వీడియో బిల్ బోర్డులపై యాడ్స్.. పర్యాటకుల ద్వారా ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని తెలుస్తోంది.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# కార్యకర్తలే పార్టీకి కొండంత అండ

- బూత్ స్థాయి వ్యవస్థతోనే శాశ్వత విజయం:ఎన్నికల యుద్ధంలో బూత్‌లే కీలకం
- ఫోకస్ బూత్‌లపై నంద్యాల పార్లమెంట్ శ్రేణులకు ఎమ్మెల్యే ఏలూరి దిశానిర్దేశం





రాయల్ జర్నలిజం (పర్చూరు), ఫిబ్రవరి 06: తెలుగుదేశం పార్టీ ఎన్నికల విజయానికి బూత్ స్థాయి వ్యవస్థే కీలకమని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో చురుకుగా, నిబద్ధతతో పనిచేస్తే విజయం తథ్యమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన ఫోకస్ బూత్‌ల వర్క్‌షాప్లో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పునర్నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. అపార అనుభవం, మేధస్సు, అంకితభావం కలిగిన నేతగా చంద్రబాబు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని, రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు ఒక యజ్ఞంలా పనిచేస్తున్నారని తెలిపారు. ఆయన వయస్సు, మేధస్సును దృష్టిలో ఉంచుకొని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులుగా ప్రతి కార్యకర్త రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్‌లో ఓటర్ల పూర్తి వివరాలు, స్థానిక సమస్యలు, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల సమాచారం స్పష్టంగా ఉండాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు.ఎన్నికల రోజే కాదు ఎన్నికల ముందు రోజు, ఎన్నికల తరువాత కూడా బూత్ స్థాయి వ్యవస్థ బలంగా ఉండాలి. అదే పార్టీకి శాశ్వత బలం అని ఆయన స్పష్టం చేశారు. ఈ వర్క్‌షాప్‌లో బూత్ కమిటీ నిర్మాణం, బూత్ ఇన్‌చార్జ్‌ల బాధ్యతలు, ఓటర్లతో నిరంతర సంప్రదింపులు, సోషల్ మీడియా సమర్థ వినియోగం, ప్రతిపక్ష ప్రచారాన్ని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎమ్మెల్యే ఏలూరి విపులంగా వివరించారు. ప్రజల నమ్మకం గెలవడమే అసలైన ఎన్నికల వ్యూహమని ఆయన పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు తెలుగుదేశం పార్టీని పటిష్టంగా నిలబెట్టాలంటే క్రమశిక్షణ, సమన్వయం తప్పనిసరిగా అవసరమని ఏలూరి తెలిపారు.పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా వ్యవస్థ ఉండాలి. కార్యకర్తే పార్టీకి ప్రాణం అని ఆయన అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సూచనలను ఆసక్తిగా విన్నారు. ఈ సమావేశం తమకు స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం ద్వారా రాబోయే ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ బూత్ స్థాయి నుంచే సమగ్రంగా సిద్ధమవుతోందని, సంస్థాగతంగా మరింత బలపడే దిశగా అడుగులు వేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక ఆదాయం

- రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది
- భూ సమస్యల పరిష్కరం మండలస్థాయి లోనే పరిష్కరం జరుగుతుంది
- భూమి ఉన్న ప్రతి రైతు భూమిలో పంటలు పెట్టాలి: ప్రజలు అధికారులకు సహకరించాలి
- కుటుంబ భూ సమస్యలు వారే పరిష్కరం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



రాయల్ జర్నలిజం (నగరం),ఫిబ్రవరి 06 : భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం రేపల్లె నియోజకవర్గం, నగరం మండలం, పెద్దవరం గ్రామంలో రిసర్వే పూర్తి అయిన అనంతరం రాజముద్రతో ముద్రించిన భూహక్కు పత్రాలు, పట్టదారు పాస్‌బుక్స్ (మీ భూమి -- మీ హక్కు) పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూ సంబంధిత సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం ద్వారా రైతులకు స్పష్టమైన భూ హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గత సంవత్సరము నుంచి చెబుతున్నారు రైతుల భూ సమస్యలను పరిష్కరం చేయాలని, రెవెన్యూ సమస్యలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రిసర్వే పూర్తయ్యాక శాస్త్రీయంగా రూపొందించిన భూహక్కు పత్రాలు, పట్టదారు పాస్‌బుక్స్ రాజముద్రతో జారీ చేయడం వల్ల భూమి యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు ఉండదన్నారు. రిసర్వే ప్రక్రియలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూముల సరిహద్దులు, విస్తీర్ణం ఖచ్చితంగా నిర్ధారించామన్నారు. దీని ద్వారా భూ వివాదాలు తగ్గడమే కాకుండా, రైతులకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ గ్రామంలో 355 మంది రైతులకు పాస్ బుక్స్ ఉన్నాయని, ఈరోజు 276 మంది రైతులకు పాస్ బుక్స్ అందజేయడం జరిగిందని, మిగిలిన 49 మంది రైతుల పుస్తకాల్లో కొన్ని తప్పులు వచ్చాయని వాటిని కూడా మళ్లీ ప్రభుత్వానికి పంపించి సారిచేసిన తర్వాత వచ్చే నెల రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. (భూహక్కు పత్రాలు,) పాస్‌బుక్స్‌ను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని రైతులకు కలెక్టర్ సూచించారు. రెవిన్యూ సమస్యలు రెవిన్యూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సబందిత అధికారులను ఆదేశించారు. మీ భూమి పై మీరు ఏదో ఒక రకమైన పంట వేసుకొని ఉండాలన్నారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా పంటలు వేసుకుంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం సంవత్సరం పొడుగునా ఆదాయం వస్తున్నారు. జిల్లా నుండి ఇతర పట్టణాలకు వలసలు వెళుతుంటారని అలా వెళ్లకుండా జిల్లాలోని అన్ని గ్రామాలలోని డ్వాక్రా సంఘంలో ఉన్న ప్రతి మహిళలకు ఏదో ఒకటి చేతివృత్తుల ద్వారా వివిధ రకాల వస్తువుల తయారు చేయించే విధంగా వారికి అదనపు ఆదాయం వచ్చే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.జిల్లాలో జెసి,ఆర్డీఓలు,తహశీల్దార్లు రీ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, గ్రామస్థులను అభినందనలు తెలిపారు.ప్రతి శనివారం జిల్లా కలెక్టరేట్లో సీనియర్ సిటిజన్ కు నిర్వహించే కోర్టు కేసులో కూడా ఎక్కువ భూ సమస్యలకు సంబంధించి వస్తుంటాయని తెలిపారు. కొన్ని కుటుంబంలోనే భూ సమస్యలకు సంబంధించి రైతులు రెవెన్యూ అధికారుల వద్దకు రావడం జరుగుతుందని తెలిపారు. కొన్ని కుటుంబాలలోని భూ సమస్యలు రెవిన్యూ అధికారులు పరిష్కారం చేయలేరని తెలిపారు. భూమి ఉన్న రైతులు అందరికీ ఒక విన్నపం 65 సంవత్సరం నిండిన ప్రతి రైతు తమకున్న భూమిని పిల్లలు అందరికి సమానంగా వ్రాసివివ్వండి, ఇంకా ఎప్పటికి ఆ కుటుంబంలో భూ సమస్యలు రావని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హరే రామ్, ఆర్డీఓ.యన్.రామలక్ష్మి, తహశీల్దార్ నాచారయ్య, జడ్పీటీసీ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు,అనగాని శివ ప్రసాద్,రైతులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# షూటింగ్ బాల్ ప్రపంచ కప్ విజేత
## అనురాధరెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే వేగేశన



**రాయల్ జర్నలిజం (బాపట్ల), ఫిబ్రవరి 06:**
ఢిల్లీలో జరిగిన రెండవ షూటింగ్ బాల్ ప్రపంచ కప్ పోటీలలో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి, అద్భుత ప్రదర్శనతో బంగారు పతకం సాధించిన బాపట్ల జిల్లా క్రీడాకారిణి పి. అనురాధరెడ్డి బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆమెను సాదరంగా ఆహ్వానించి, అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించి బాపట్ల ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటినందుకు తన సంతోషాన్ని, గర్వాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఆమెను ఘనంగా సత్కరించి , అభినందనలు తెలియజేశారు. ఒక సామాన్య గ్రామీణ వాతావరణం నుండి వచ్చి, కష్టపడి ప్రపంచ కప్ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం మన జిల్లాకే గర్వకారణం అన్నారు. అనురాధ రెడ్డి ఎంతోమంది యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకం. ఆమె భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మి, జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న శ్రీవారి పుష్పయాగం
## శ్రీలక్ష్మీ నృసింహ వ్రతాలకు ఘన ఏర్పాట్లు



రాయల్ జర్నలిజం (బాపట్ల) ఫిబ్రవరి 6 : ఫిబ్రవరి 8వ తేదీన శ్రీవారి పుష్పయాగం, శ్రీ లక్ష్మీ నృసింహ వ్రతములు ఘనంగా నిర్వహించనున్నట్లు శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం నిర్వాహకులు నెమలికంటి హనుమంతరావు తెలిపారు. బాపట్ల పట్టణంలోని పాండురంగ స్వామి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో కోన ప్రభాకర రావు కళాక్షేత్రంలో తొలిసారిగా శ్రీ లక్ష్మీ నృసింహ వ్రతములు, నృసింహ గండ దీపారాధన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఆదివారం భాను సప్తమి, స్వాతి నక్షత్రం కలసి వచ్చిన విశేష యోగకాలమని, ఇది శ్రీ నరసింహ స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన రోజు కావడంతో పాటు స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి కూడా కలసి రావడం విశేషమని తెలిపారు.సాయంత్రం పుష్పయాగ శోభయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శోభయాత్రలో 108 మంది కన్నెపిల్లలు, మహిళలు పూల గంపలతో పాల్గొంటారని చెప్పారు. విరివిగా భక్తులు, భజన మండళ్లు, భక్త కోలాట సమాజాలవారు పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రతి ఒక్కరు శ్రీవారి పుష్పయాగ మహోత్సవానికి తమకు లభ్యమైన పూలను సమర్పించాలని కోరారు. వ్రత, పూజ కార్యక్రమాలలో పాల్గొనదలచిన భక్తులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని సూచించారు.

# మహిళల రక్షణకు సఖి వన్ స్టాప్ సెంటర్
## భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన వేగేశన నరేంద్ర వర్మ





రాయల్ జర్నలిజం (బాపట్ల) ఫిబ్రవరి 6 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మహిళల రక్షణకు ఉద్దేశించిన సఖి వన్ స్టాప్ సెంటర్ భవన నిర్మాణం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. శుక్రవారం బాపట్ల పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న సఖి వన్ స్టాప్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భవనం పూర్తయిన అనంతరం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల మహిళలకు ఈ కేంద్రం ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. మహిళలు వేధింపులకు గురైన సందర్భాల్లో వారికి అండగా నిలిచి, కౌన్సిలింగ్‌తో పాటు అవసరమైతే పోలీస్ కేసులు నమోదు చేయడంలో సఖి కేంద్ర సిబ్బంది సహకరిస్తారని అన్నారు. సమస్య తీవ్రతను బట్టి చట్టపరమైన చర్యలు కూడా చేపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివనారాయణ, పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సబ్బినేని శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# Airstrike Caught On Live TV: Israeli Missiles Hit Syrian Defence HQ In Damascus

In a dramatic moment caught on live television, an Israeli missile strike targeted Syria's Ministry of Defence building in Damascus just as a news anchor was broadcasting. The female anchor was visibly shocked as a massive explosion erupted behind her, shaking the camera and sending a large cloud of grey smoke into the sky. In a state of panic, she fled the scene mid-broadcast. The video of the incident has since gone viral across social media platforms.The strike was part of Israel's ongoing military operations in Syria, marking the third consecutive day of airstrikes. According to reports, the Israel Defense Forces (IDF) first struck near the entrance of the Syrian Defence Ministry in the morning, followed by a larger bombing of the same location several hours later.The escalation comes amid intensifying clashes between Syrian government forces and Druze militias in the southern city of Sweida. Visuals from Damascus show extensive damage and thick plumes of smoke rising from buildings, reflecting the magnitude of the strikes.The Israeli military has indicated that more strikes could follow. The IDF has already targeted Syrian government convoys and increased its presence along the borders, suggesting a deepening involvement in the region.Israeli Prime Minister Benjamin Netanyahu addressed the nation in a video message posted on X (formerly Twitter), expressing solidarity with the Druze community in Israel and Syria. "My brothers, the Druze citizens of Israel: the situation in Sweida, the situation in southwestern Syria, is very serious. The IDF is operating, the Air Force is operating, other forces are operating. We are acting to save our Druze brothers and to eliminate the gangs of the regime," he said.

## Air India Finds No Fault In Boeing 787 Fuel Control Switches After DGCA Directive




Air India has successfully completed precautionary inspections on the fuel control switch (FCS) locking mechanisms of all its Boeing 787-8 Dreamliners, with no faults detected, officials from the Tata-owned airline confirmed.The move came after the Directorate General of Civil Aviation (DGCA) issued a directive earlier this week, asking all Indian operators to inspect the FCS of specific Boeing models - including all B787 Dreamliners and certain B737s - by July 21.According to a communication sent to pilots late Wednesday, Air India stated: "All our Boeing 787-8 aircraft have also undergone Throttle Control Module (TCM) replacement in line with Boeing's maintenance schedule. The FCS is part of this module."Air India, which operates 33 Dreamliners, said its engineering teams initiated the inspections over the past weekend and have since completed checks across the fleet without discovering any issues. The airline informed its pilots that they are now fully compliant with the DGCA's July 14 directive.Pilots were also reminded to maintain vigilance and to report any irregularities in the technical log, as per existing protocols. The airline added that a specific diagnostic tool is available for operational use in case any concern arises during flights.This round of precautionary inspections comes amid increased scrutiny following the preliminary report by the Aircraft Accident Investigation Bureau (AAIB) into the crash of AI 171, which controversially suggested a possible "suicide theory." The report has drawn backlash from the pilot community, with many objecting to what they believe is an unfair insinuation against the flight crew, both of whom died in the crash.Multiple pilots expressed concern over the report's tone: "A Dreamliner operated by a Japanese carrier recently experienced twin engine failure post-landing, even though the FCS remained in the 'run' position. Such failures can happen for various reasons, and FCS switches may toggle without direct pilot input. To imply pilot intent in the preliminary AAIB report is both unjust and deeply troubling," they said.While Air India continues to uphold its safety standards through rigorous maintenance and inspections, the broader aviation community in India is calling for restraint in attributing causes during the early phases of crash investigations.

## Akbar Brutal But Tolerant, Babur Ruthless: New NCERT Textbook's Description of Mughal Era

The NCERT social science textbook for Class VIII, titled 'Exploring Society: India and Beyond', highlights alleged "religious intolerance and brutality" during the Mughal era. It describes Akbar's rule as a mix of "brutality" and "tolerance", labels Babur as a "ruthless conqueror", and portrays Aurangzeb as a "military ruler" who reinstated taxes on non-Muslims.Babur, the first Mughal emperor, is depicted in the textbook as both cultured and intellectually curious in his autobiography. However, it also notes his reputation for being "brutal and ruthless". The book states, "Babur was also a brutal and ruthless conqueror, slaughtering entire populations of cities, enslaving women and children, and taking pride in erecting 'towers of skulls' made from the slaughtered people of plundered cities."

Historical Context in Education

The updated Class 8 social science textbook combines history, geography, civics, and economics into one resource for the first half of the academic year. A second part will be released later. Previously covered in Class VII, topics on the Delhi Sultanate have now been shifted to Class VIII following recommendations from the National Curriculum Framework for School Education (NCFSE)-2023.A note titled "Darker Periods in History" accompanies these chapters. It states that no one today should be held accountable for past events. The section on the Delhi Sultanate mentions attacks on sacred images in Buddhist, Jain, and Hindu temples driven by both plunder and iconoclasm.The Class VIII science textbook 'Curiosity' showcases India's scientific heritage from ancient discoveries to modern concepts. It integrates traditional knowledge with contemporary scientific education to foster curiosity, environmental awareness, ethical values, and critical thinking among students.In its foreword, NCERT mentions that the textbook aims to promote scientific temper and rational thinking through real-life connections and value-based education. The 228-page book includes sections like 'Probe and Ponder' and 'Be a Scientist' to encourage scientific inquiry among students.A section titled 'Our Scientific Heritage' discusses India's traditional variolation method against smallpox long before modern vaccines. It links ancient practices to current advancements by highlighting Indian vaccine companies' contributions during the Covid-19 pandemic.The chapter 'Particulate Nature of Matter' credits Acharya Kanad with introducing the concept of Parmanu




(atom). Another chapter discusses ancient texts mentioning alloys used for medicinal purposes. The book also covers ISRO missions like Chandrayaan 1-3 for lunar studies, Aditya L1 for solar research, and Mangalyaan for Mars exploration.

Incorporating Inspirational Stories

The updated English textbook includes a chapter on Major Somnath Sharma, India's first Param Vir Chakra awardee recognized for bravery at the Battle of Budgam. Stories about Verghese Kurien and Bibha Chowdhuri are also featured.The Class 5 English textbook 'Santoor' encourages students to explore various vocations through illustrations showing diverse professions like a woman pilot alongside a male chef. An illustration of a woman panchayat head is included in a chapter about panchayats.

## Newly Opened Mall Engulfed in Flames In Iraq, 60 Dead; 3 Days of Mourning Declared


At least 50 people were killed in a fire that broke out early Thursday at a shopping mall eastern Iraqi city of Kut, state media said."We have compiled a list of 59 victims whose identities have been confirmed, but one body was so badly burned that it has been extremely difficult to identify," Reuters quoted a city health official as saying, as more bodies are being recovered."The number of victims has reached about 50 people, martyrs and injured, in the tragic fire at a major shopping center" which



broke out late on Wednesday, the Wasit province governor, Mohammed al-Miyahi, told the official INA news agency.The mall was opened just five days ago, according to a report in AFP.Unverified viral footage circulating online showed a massive section of a building engulfed in flames, thick black smoke billowing into the sky.CNN geolocated a video shared on Facebook, confirming it depicted a multi-story building in Kut consumed by fire, with a crowd trapped on the rooftop as firefighters worked to contain the blaze. Another video posted on X showed people calmly evacuating the building even as flames roared above them.Photos shared on Telegram captured crowds gathered behind barriers at an unverified location during the day, with emergency vehicles stationed nearby. According to local media, Wasit's governor has announced three days of mourning for the fire victims.The cause of the fire remains unknown, but officials have opened an investigation. "We have filed lawsuits against the building and mall owner," the Wasit governor told INA, stating that preliminary findings would be released within 48 hours.Ambulances continued transporting casualties until 4 a.m., overwhelming a hospital in Kut, located roughly 160 km (100 miles) southeast of Baghdad.In view of the tragedy, Miyahi declared three days of provincial mourning and confirmed legal action would be taken against the building and mall owner.

RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM







# ఢిల్లీ క్యాపిటల్స్ కొంపముంచిన తెలుగు తేజం!



వుమెన్స్ ప్రీమియర్ లీగ్(డబ్ల్యూపీఎల్) 2026 సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. మళ్లీ ఫైనల్లోనే ఢిల్లీ ఓడింది. డబ్ల్యూపీఎల్ మొదలైనప్పటి నుంచి పట్టువదలకుండా ఫైనల్ చేరుతున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు మరోసారి నిరాశనే మిగులుస్తూ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) టైటిల్ పట్టుకుపోయింది. 204 పరుగుల రికార్డ్ లక్ష్యాన్ని ఛేదించడం ద్వారా తమది అసలైన ఛాంపియన్ జట్టని ఆర్‌సీబీ ప్రపంచానికి చాటి చెప్పింది.బౌండరీల వర్షం కురిసిన తుది పోరులో ఓ దశలో ఆర్‌సీబీ సునాయసంగా గెలిచేలా కనిపించింది. కానీ సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా తరహాలోనే క్లైమాక్స్ ఉత్కంఠకు చేరింది. 165 పరుగుల భారీ భాగస్వామ్యంతో ఆర్‌సీబీ విజయానికి బాటలు వేసిన జార్జియో వాల్(54 బంతుల్లో 14 ఫోర్లతో 79), స్మృతి మంధాన(41 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 87) వెనువెంటనే ఔటవ్వడం.. బిగ్ హిట్టర్ రిచా ఘోష్ కూడా చేతులెత్తేయడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. ఆఖరి ఓవర్‌లో ఆర్‌సీబీ విజయానికి 10 పరుగులు అవసరం కాగా.. ఢిల్లీ కెప్టెన్ జెమీమా రోడ్రిగ్స్ తెలుగు తేజం శ్రీచరణికి బంతిని అందించింది.తొలి రెండు బంతులను కట్టడిగా వేసిన శ్రీచరణి ఢిల్లీ శిభిరంలో ఆశలు రేకెత్తించింది. మ్యాచ్ ఆర్‌సీబీ చేజారినట్లు అనిపించింది. కానీ మూడో బంతిని రాధా యాదవ్ ఓవర్ కవర్ దిశగా బౌండరీ తరలించి తమపై ఉన్న ఒత్తిడిని తగ్గించుకుంది. మరుసటి బంతిని కూడా రాధా యాదవ్ జరిగి ఓవర్ కవర్ దిశగా బౌండరీ బాదింది. అయితే ఈ షాట్ ఆడగానే బెయిల్స్ కిందపడిపోయాయి. ఒకవైపు ఆర్‌సీబీ ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటుండగా.. మరోవైపు హిట్ వికెట్ అయ్యిందా? అనే టెన్షన్ అభిమానుల్లో నెలకొంది. కానీ కీపర్ చేతులు తగిలి బెయిల్స్ పడ్డాయని రిప్లేలో తేలింది.ఈ ఓవర్‌ను శ్రీచరణి కాస్త కట్టడిగా బౌలింగ్ చేసుంటే ఆర్‌సీబీ ఓటమిపాలయ్యేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కనీసం మూడో బంతిని డాట్ చేసినా.. ఆర్‌సీబీపై ఒత్తిడి రెట్టింపు అయ్యేదని, అప్పుడు వారే వికెట్ పారేసుకునేవారని విశ్లేషిస్తున్నారు. శ్రీచరణిపై జెమీమా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయిందని విమర్శిస్తున్నారు.ఈ టోర్నీలో ప్రతీ మ్యాచ్‌లో రాణించిన శ్రీచరణి ఫైనల్లో మాత్రం దారుణంగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె వైఫల్యం ఢిల్లీ విజయవకాశాలను దెబ్బతీసాయని చెబుతున్నారు. ఈ మ్యాచ్‌లో 3.4 ఓవర్లు బౌలింగ్ చేసిన శ్రీచరణి.. ఒక్క వికెట్ తీయకపోగా 46 పరుగులు సమర్పించుకుంది. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో ఆర్‌సీబీ బ్యాటర్లను కట్టడి చేయాల్సిన తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించలేకపోయింది. దాంతోనే ఢిల్లీకి ఓటమి తప్పలేదని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచకప్‌లో దక్కిన విజయం శ్రీచరణి తలకెక్కిందని ఘాటుగా విమర్శిస్తున్నారు.మరికొందరు మాత్రం శ్రీచరణికి అండగా నిలుస్తున్నారు. పిచ్ పూర్తిగా బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉందని, స్పిన్నర్లు ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారని అభిప్రాయపడుతున్నారు. ఆర్‌సీబీ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ కూడా ధారళంగా పరుగులిచ్చుకుందని చెబుతున్నారు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నప్పుడు శ్రీ చరణి ఏం చేస్తుందని విమర్శలను తిప్పికొడుతున్నారు.

# ముదురుతున్న టీ20 వరల్డ్ కప్ రగడ.. ఐసీసీకి పాక్ కెప్టెన్ ఓపెన్ ఛాలెంజ్?

టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందే క్రికెట్ ప్రపంచంలో ప్రకంపనలు మొదలయ్యాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్ జట్టు ఈ టోర్నీ నుంచి తప్పుకోవడం.. ఆపై పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయాలు క్రీడారంగంలో పెను వివాదాన్ని రేపుతున్నాయి. తాజాగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా బంగ్లాదేశ్‌కు మద్దతుగా చేసిన కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.ఐపీఎల్ నుంచి ముస్తాఫిజుర్ రెహమాన్ ఉద్వాసన పలకడంపై అసహనం వ్యక్తం చేసిన బంగ్లాదేశ్.. భద్రతా కారణాల రీత్యా భారత్‌లో వరల్డ్ కప్ ఆడబోమని ప్రకటించింది. దీంతో ఐసీసీ కఠిన నిర్ణయం తీసుకుంటూ బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తొలగించి.. వారి స్థానంలో స్కాట్లాండ్‌ను గ్రూప్-సీలో చేర్చింది. ఈ పరిణామం ఆసియా దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.బంగ్లాదేశ్ టోర్నీలో లేకపోవడంపై పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘా విచారం వ్యక్తం చేశారు. ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ: “బంగ్లాదేశ్ క్రికెటర్లు మాకు సోదరుల వంటి వారు. వారు ఈ వరల్డ్ కప్‌లో భాగం కాకపోవడం చాలా బాధాకరం. బంగ్లాదేశ్ అభిమానులు మాకు ఎప్పుడూ అండగా ఉంటారు. వారు ఈ టోర్నీ అంతటా మాకు మద్దతు ఇస్తారని నేను ఆశిస్తున్నాను.” అని పాక్ కెప్టెన్ పేర్కొన్నారు. ఈ కామెంట్స్ బంగ్లాదేశ్ పట్ల పాకిస్థాన్ సానుభూతిని చాటుతున్నప్పటికీ.. పరోక్షంగా ఐసీసీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కనిపిస్తోంది.ఈ వివాదం కేవలం మాటలతో ఆగిపోలేదు. పాకిస్థాన్ ప్రభుత్వం కూడా ఇందులో జోక్యం చేసుకుంది. పాక్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ఒక సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. ఫిబ్రవరి 15న కొలంబోలో జరగాల్సిన అత్యంత ప్రతిష్టాత్మకమైన భారత్-పాకిస్థాన్ మ్యాచ్ నుంచి తప్పుకుంటున్నట్లు పాకిస్థాన్ వెల్లడించింది. క్రీడల్లో రాజకీయాలు ఉండకూడదని, బంగ్లాదేశ్‌కు మద్దతుగానే తాము భారత్‌తో తలపడకూడదని నిర్ణయించుకున్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పష్టం చేశారు. పాకిస్థాన్ టోర్నీలో మిగతా మ్యాచ్‌లు ఆడుతున్నప్పటికీ, భారత్‌తో మ్యాచ్ ఆడబోమని చెప్పడం క్రికెట్ అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది.

# చందమామ కెరీర్ ముగిసినట్లేనా?



కాజల్ అగర్వాల్ అలియాస్ చందమామ టాలీవుడ్ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. రెండు దశాబ్దాల ప్రయాణంలో దాదాపు స్టార్ హీరోలందరి సరసన నటించింది. సీనియర్ హీరోల నుంచి తర్వాత తరం సూపర్ స్టార్ల వరకూ అందర్నీ కవర్ చేసిన నటి కాజల్.-లక్ష్మీకల్యాణం- నుంచి -కన్నప్ప- వరకూ చందమామ నటిగా ఒకే రకమైన ఛరిష్మాతో కొనసాగింది. టాలీవుడ్ లో అత్యంత వేగంగా స్టార్ లీగ్ లో చేరి నటిగాను కాజ్ ల్ ను చెప్పొచ్చు. ఒక్క సినిమా కాజల్ కెరీర్ లో వెనక్కి తిరిగి చూడకుండా చేసింది. అదే -మగధీర-. -లక్ష్మీకళ్యాణం-తో హీరోయిన్ గా లాంచ్ అయిన అమ్మడు అప్పటికే మరో రెండు సినిమాలు చేసింది.కానీ అవి ఆశించిన ఫలితాలు సాధించలేదు. అదే సమయంలో దర్శకుడు రాజమౌళి దృష్టిలో పడింది. -మగధీర-లో మిత్రవింద పాత్రతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోయింది. ఆ సినిమాలో హీరోగా న టించిన రామ్ చరణ్ కు ఎంత పేరొచ్చిందో? మిత్ర వింద పాత్రతో అంతే క్రేజ్ కాజల్ కు దక్కింది. మిత్ర వింద పాత్రతో ఎంతో మంది నటీమణులకు స్పూర్తిగా నిలిచింది. నవతరం నటీమణుల్లో సైతం స్పూర్తిని నింపిన రోల్ అది. హీరోయిన్ గా ఎలాంటి రోల్ పోషించాలని అడిగితే? అంతా యువరాణి మిత్రవింద లాంటి పాత్ర ఒక్కటి చేసినా చాలా సంతోషంగా సినిమాల నుంచి రిటైర్మెంట్ తీసుకొవచ్చు అని చెప్పిన వారెంతో మంది.ంతగా ఆ పాత్ర ప్రభావం హీరోయిన్లపై ఉందన్నది కాదనలేని నిజం. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల వసూళ్లతో సరికొత్త రికార్డు సృష్టించింది. అప్పటి నుంచి కాజల్ కెరీర్ లో వెనక్కి తిరిగి చూడలేదు. స్టార్ హీరోలే టార్గెట్ గా సినిమాలు చేసింది. ఇతర భాషల్లో కూడా అవకాశాలు మొదలయ్యాయి. తమిళ తో పాటు హిందీ అవకాశాలు అందుకుంది. అయితే హిందీ కంటే కోలీవుడ్ లోనూ మంచి సక్సెస్ ను చూసింది. టాలీవుడ్ తరహాలోనే కోలీవుడ్ లోనూ అమ్మడి జర్నీకి తిరుగు లేదు కొంత కాలం. ఇలా తెలుగు , తమిళ, హిందీ సినిమాల్లో నటిగా తనదైన ముద్ర వేసింది.అటుపై వివాహం..పిల్లలు పుట్టడంతో పాటు కొత్త తరం హీరోయిన్ల నుంచి పోటీ పెరిగింది. దీంతో అవకాశాలు తగ్గాయి. సెకెండ్ లీడ్స్ విషయంలోనూ వెనకడుగు వేయలేదు. కాలంతో పాటు వచ్చిన మార్పుగా స్వీకరించి వాటిలోనూ కొనసాగింది. ఐటం పాటల్లోనూ సత్తా చాటింది. చివరిగా -భగవంత్ కేసరి-లో హీరోయిన్ గా నటించింది. గత ఏడాది రిలీజ్ అయిన -కన్నప్ప-లో గెస్ట్ రోల్ పోషించింది. ఐదేళ్ల క్రితం నుంచే కెరీర్ డల్ గా సాగుతోంది. ఈ గ్యాప్ లో చేసిన రెండు చిత్రాలే అవి. ప్రస్తుతం కాజల్ తెలుగులో సినిమాలు చేయలేదు. దీంతో కాజల్ టాలీవుడ్ ప్రయాణం ముగిసినట్లేనా? అన్న చర్చ ఫిలిం సర్కిల్స్ లో తెరపైకి వస్తోంది. బాలీవుడ్ లో మాత్రం -రామాయణం- సహా -ది ఇండియన్ స్టోరీ-లో నటిస్తోంది.

# ఒక్క సినిమాతో నటీనటులుగా సత్తా చాటిన చైల్డ్ ఆర్టిస్టులు వీరే!

వెండితెరపై చిన్నప్పుడు ముద్దు ముద్దు మాటలతో, అల్లరి చేష్టలతో మనల్ని అలరించిన చిచ్చరపిడుగులు ఇప్పుడు వెండితెరకు రారాజులు, రాణులుగా మారిపోయారు. చైల్డ్ ఆర్టిస్టులుగా కెరీర్ మొదలుపెట్టి, తమ నటనతో మెప్పించిన వారు ఇప్పుడు హీరో హీరోయిన్లుగా టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సత్తా చాటుతున్నారు. ఒకప్పుడు చిన్నారిగా చూసిన వీరు, ఇప్పుడు గ్లామర్ మరియు పర్ఫార్మెన్స్‌తో వెండితెరను ఏలడం చూస్తుంటే అభిమానులకు నిజంగా కన్నుల పండుగగా ఉంది. ఆ స్టార్స్ ఎవరో ఒకసారి చూద్దాం..చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించి ఇప్పుడు హీరోలుగా సక్సెస్ అయిన వారిలో తేజ సజ్జా పేరు ముందుగా వినిపిస్తుంది. ‘ఇంద్ర’ సినిమాలో చిరంజీవి చిన్నప్పటి పాత్రలో మెప్పించిన తేజ, ఇప్పుడు ‘హనుమాన్’ సినిమాతో గ్లోబల్ స్టార్‌గా ఎదిగారు. ఇక ‘నువ్వే కావాలి’ ఫేమ్ తరుణ్ ఒకప్పుడు జాతీయ అవార్డు గెలుచుకున్న బాలనటుడు. ‘మృగరాజు’ వంటి సినిమాల్లో నటించిన తనిష్, అలాగే సిసింద్రీగా మన ముందుకు వచ్చిన అక్కినేని వారసుడు అఖిల్ అక్కినేని తమదైన శైలిలో హీరోలుగా గుర్తింపు తెచ్చుకున్నారు. చిన్నప్పుడే కెమెరా ముందు గడపడం వల్ల వీరికి నటనలో ఈజీగా పట్టు చిక్కింది.హీరోయిన్ల విషయానికొస్తే, ఈ జాబితా చాలా పెద్దది. ‘దేశముదురు’తో పాపులర్ అయిన హన్సిక బాలీవుడ్ సినిమాల్లో చిన్నపిల్లగా నటించిన సంగతి తెలిసిందే. ‘విశ్వాసం’లో అజిత్ కూతురిగా నటించిన అనిఖా సురేంద్రన్, ‘గంగోత్రి’లో క్యూట్ పాపగా అలరించిన కావ్య కళ్యాణ్ రామ్ ఇప్పుడు హీరోయిన్లుగా మారి ఆకట్టుకుంటున్నారు. ‘ఉప్పెన’ భామ కృతి శెట్టి, ‘హనుమాన్ జంక్షన్’ వంటి సినిమాల్లో కనిపించిన శ్రీ దివ్య చైల్డ్ ఆర్టిస్టులుగా తమ ప్రయాణాన్ని మొదలుపెట్టి ఇప్పుడు స్టార్ ఇమేజ్ సొంతం చేసుకున్నారు. ఇక అలాగే ‘విక్రమ్’ సినిమాతో మెప్పించిన సారా అర్జున్, ధురంధర్ లో హీరోయిన్ గా ఒక్క సినిమాతోనే సెన్సేషన్ హీరోయిన్ గా ఇమేజ్ తెచ్చుకున్నారు.బాల్యనటులుగా సినీ రంగానికి పరిచయమై, ఆ తర్వాత అదే రంగంలో నిలదొక్కుకోవడం అనేది అంత సులభమైన విషయం కాదు. రూపం మారినా, బాడీ లాంగ్వేజ్ మారినా తమ ప్రతిభతో ప్రేక్షకులను మెప్పించి స్టార్ హోదాను అందుకోవడం వీరి పట్టుదలకు నిదర్శనం. చైల్డ్ ఆర్టిస్టులుగా మన మనసుల్లో ముద్ర వేసిన వీరు, భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన చిత్రాలతో మనల్ని అలరించాలని కోరుకుందాం. అప్పటి క్యూట్ పర్ఫార్మెన్స్‌కు, ఇప్పటి పరిణతి చెందిన నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు.



# కొరటాల టైం మొదలైనట్టేనా..?



దేవర తర్వాత కొరటాల శివ కెరీర్ డైలమాలో పడిపోయిందని తెలిసిందే. అంతకుముందు ఎన్ టీ ఆర్ కి జనతా గ్యారేజ్ లాంటి సక్సెస్ ఇచ్చాడని కొరటాల శివతో దేవర అంటూ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేశాడు తారక్. ఐతే దేవర సినిమాపై ఉన్న ఎక్స్ పెక్టేషన్స్ ని రీచ్ అవ్వలేకపోయింది. సినిమా కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా దేవర పార్ట్ 1 వల్ల ఎన్టీఆర్ డిజప్పాయింట్ అయ్యాడు. ఐతే దేవర సెకండ్ పార్ట్ ఉంటుందా లేదా అన్న డిస్కషన్ నిన్న మొన్నటిదాకా జరిగింది.ఒక దశలో దేవర 2 ఆపేసే ఆలోచన కూడా చేశారు. కానీ కొరటాల శివ దేవర 2 మీద రెండేళ్లు వర్క్ చేసి ఫైనల్ గా ఒక మంచి కథతో రెడీ చేశాడని తెలుస్తుంది. ఈ ఇయర్ సెకండ్ హాఫ్ లో దేవర 2 సెట్స్ మీదకు వెళ్లబోతుందని టాక్. ఐతే ఈ సినిమా తర్వాత కొరటాల శివ నందమూరి బాలకృష్ణతో సినిమా చేస్తాడని తెలుస్తుంది. బాలయ్య బాబుతో కొరటాల శివ ఈ కాంబినేషన్ అసలు డిస్కషన్ లో లేదు.దేవర తర్వాత కొరటాల నెక్స్ట్ ఏం చేయాలన్న కన్ ఫ్యూజన్ ఏర్పడింది. ఐతే కాస్త టైం తీసుకున్న కొరటాల శివ నెక్స్ట్ సినిమాల మీద ఫోకస్ పెట్టాడు. ఎన్టీఆర్ తో దేవర 2 చేయడంతో పాటు బాలకృష్ణ 113వ సినిమా కూడా లైన్ చేస్తున్నారట. కొరటాల శివ లాంటి డైరెక్టర్ తో బాలకృష్ణ సినిమా అనగానే నందమూరి ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు.అంతేకాదు ఈ రెండు సినిమాలతో పాటు కొరటాల శివ మరో యంగ్ హీరోతో కూడా సినిమా చేస్తారని తెలుస్తుంది. ఐతే ఆ హీరో ఎవరన్నది ఇంకా బయటకు రాలేదు. సో దేవర 2 ఆ తర్వాత బాలకృష్ణ సినిమా ఈ రెండిటి తర్వాత యంగ్ యాక్టర్ తో సినిమా ఇలా మళ్లీ కెరీర్ మీద గ్రిప్ తెచ్చుకునే ప్రయత్నాల్లో ఉన్నాడు కొరటాల శివ.రైటర్ నుంచి డైరెక్టర్ గా మారిన కొరటాల శివ మిర్చి నుంచి భరత్ అనే నేను వరకు సక్సెస్ అందుకున్నా కూడా ఆచార్య, దేవర 1 సినిమాల ఫలితాలు అన్ని వెనక్కి నెట్టేశాయి. అందుకే కెరీర్ లో తిరిగి ట్రాక్ ఎక్కాలనే ఉద్దేశంతో కొరటాల శివ తన ప్రయత్నాలు మొదలు పెట్టాడు. ఈ సినిమాలతో అయినా కొరటాల శివ కంబ్యాక్ ఇస్తారేమో చూడాలి. దేవర 2 కోసం కొరటాల శివ పూర్తిగా కొత్త కథతో కొత్త ట్విస్ట్ లతో వస్తుండగా సినిమా మాత్రం ఈసారి నెక్స్ట్ లెవెల్ లో సర్ ప్రైజ్ చేస్తుందని అంటున్నారు. ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా పూర్తి కాగానే కొరటాల శివతో దేవర 2 మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM